


www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM


THURSDAY 20TH NOVEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 230 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 20 నవంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 230 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మళ్లీ పెరిగిన బంగారం ధరలు

హైదరాబాద్,నవంబర్ 19 బంగారం ధరలు కొనుగోలు దారులకు మళ్లీ షాక్ ఇచ్చాయి. ధరలు తగ్గినట్టే తగ్గి మరోసారి పైకి కదిలాయి. మార్కెట్‌లో మంగళవారం ధర భారీగా దిగివచ్చినప్పటికీ తాజాగా బుధవారం మళ్లీ పెరిగింది. డిమాండ్ బలంగా ఉండడంతో దేశ రాజధాని ఢిల్లీ నగరంలో ధర పెరిగినట్లుగా ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. 24 క్యారెట్ల బంగారంపై రూ.1500 పెరిగి తులానికి రూ.1,27,300కి చేరుకుంది. అదే సమయంలో 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1500 పెరిగి తులానికి రూ.1,26,700కి చేరుకుంది. అదే సమయంలో వెండి ధర సైతం భారీగానే పెరిగింది. రూ.4వేలు పెరిగి కిలోకు రూ.1.60లక్షలకు ఎగిసింది. దాంతో మూడురోజుల తర్వాత ధరలు బులియన్ మార్కెట్‌లో ధరల తగ్గుదలకు బ్రేక్ పడినట్లయ్యింది.



## మారేడిమిల్లిలో మరో భారీ ఎన్‌కౌంటర్

- ఏడుగురు మావోయిస్టు కీలక నేతలు హతం
- టెక్ శంకర్,నంబాల తదితరులు ఉన్నట్లు సమాచారం

విశాఖపట్టణం,నవంబర్19 (అక్షరం న్యూస్)

మారేడిమిల్లిలో బుధవారం జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టు కీలక నేతలు హతమయ్యారు. వీరంతా హిడ్మా ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న వారేనని పోలీసులు అనుమా నిస్తున్నారు. సౌత్ జోనల్ కమిటీ సభ్యుడు, ఆంధ్రా ఒరిస్సా బోర్డర్ ఇన్చార్జి జోగారావు అలియాస్ టెక్ శంకర్ ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. అలాగే పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు నంబాల కేశవరావు ప్రొటెక్షన్ టీం కమాండర్, డివిజనల్ కమిటీ సభ్యురాలు జ్యోతి కూడా ఎన్‌కౌంటర్‌లో

మిగతా 2వ పేజీలో..

## తెలంగాణలో పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

- నేటినుంచి 23 వరకు ఓటర్ల జాబితా సవరణలు
- ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశాలు జారీ

హైదరాబాద్,నవంబర్ 19 (అక్షరం న్యూస్)

తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఇటీవల కేబినేట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. డిసెబర్‌లో ఎన్నికల నిర్వహణ ఉంటుందని ప్రభుత్వం వెల్లడించింది. ఈ క్రమంలో కసరత్తు మొదలయ్యింది. ఇందులో భాగంగా పంచాయతీల్లో ఓటరు జాబితా మరోసారి సవరణకు ఎస్‌ఈసీ షెడ్యూలు ప్రకటించింది. రాష్ట్రంలో డిసెంబరు రెండో వారంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూలు వెలువడే అవకాశం ఉంది. అదే నెలాఖరులోపు పంచాయతీ ఎన్నికల పక్రియ పూర్తిచేసే వీలుంది. డిసెంబరు 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాల తర్వాత పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు మంత్రిమండలి నిర్ణయం నేపథ్యంలో ఈ పక్రియపై రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ, రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టి సారించాయి. గురువారం 20వ తేదీ నుంచి ఈనెల 23 వరకు గ్రామాల్లో ఓటర్ల జాబితాలను సవరించాలని నిర్ణయించింది. 20న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణ, తప్పుల సవరణ, 21న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల పరిష్కారం, 23న తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రచురణ ఉంటుందని ఎన్నికల సంఘం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈమేరకు జిల్లా పంచాయతీ అధికారులకు

మిగతా 2వ పేజీలో..



## అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు

- ఆయన భౌతికంగా లేకున్నా మనతోనే ఉన్నారు
- ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచాయి
- సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో ప్రధాని మోడీ

పుట్టపర్తి,నవంబర్19 (అక్షరం న్యూస్) సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. భౌతికంగా బాబా

మిగతా 2వ పేజీలో..

# పాలనలో ఇందిరాగాంధీ ఓ రోల్‌మోడల్

- ఆమె స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం
- ఇందిరకు ఘనంగా నివాళి అర్పించిన సిఎం
- జయంతి వేడుకల సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ

హైదరాబాద్,నవంబర్19 (అక్షరం న్యూస్)




పరిపాలనలో ఇందిరా గాంధీ ఒక రోల్ మోడల్ అని సిఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. బలహీన వర్గాలకు ఇందిరమ్మ పాలన సువర్ణ అధ్యాయమని సీఎం రేవంత్ చెప్పారు. భూ సంస్కరణలతో పేదలకు భూ పంపిణీ చేశారని గుర్తుచేశారు. పాకిస్తాన్‌ను విడగొట్టి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేశారని, ప్రపంచ దేశాల బెదిరింపులకు ఇందిరమ్మ భయపడలేదని సీఎం రేవంత్ తెలిపారు. మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా.. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నామని, మహిళలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిథ్యం ఇస్తున్నామని సీఎం చెప్పారు. వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లను చేశామని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ పాలన దేశానికి దిక్సూచి అని సీఎం రేవంత్ కొనియాడారు. వైఎస్ఆర్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి బీఆర్ఎస్ మోసం చేసిందని సీఎం



విమర్శించారు. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. 65 లక్షల చీరలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పంపిణీ చేస్తామని, డిసెంబర్ 9 వరకూ ఇంటింటికీ చీరల పంపిణీ కొనసాగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మార్చి ఫస్ట్ నుంచి 8 వరకూ రెండో విడతలో చీరల పంపిణీ ఉంటుందని, రెండో విడతలో 35 లక్షల చీరలను పట్టణాల్లో పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. పలువురు మహిళలకు చీరలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు. నేటి నుంచి తెలంగాణ

మిగతా 2వ పేజీలో..




2వ పేజీలో..

## సింగరేణి భవన్ వద్ద కవిత ఆందోళన




## మహిళల హక్కుల బలోపేతానికి కృషి

- రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి సీతక్క

హైదరాబాద్,నవంబర్ 19 (అక్షరం న్యూస్)

రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, ఆత్మవిశ్వాసం, హక్కుల బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిశలా శిశు, సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ అన్నారు. మహిళల సమస్యలు అనే అంశంపై రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ నేడు బేగంపేటలోని ప్రజా భవన్లో నిర్వహించిన ఒక రోజు రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి సీతక్క హాజరయ్యారు. పలువురు మహిళా ఐఏఎస్ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్న ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, మహిళలు ఎదుర్కొంటున్న వివక్షతను రూపుమాపే విధంగా నిపుణులు, మేధావులు, అధికారుల సలహాలు తీసుకుంటామని అన్నారు. మహిళల సంక్షేమం, భద్రత విషయంలో ఎన్నో చట్టాలు ఉన్నా..

మిగతా 2వ పేజీలో..

## నేడు బీహార్ సిఎంగా మరోమారు నితీశ్ ప్రమాణం

- పదోసారి ప్రమాణం చేయబోతున్న నితీశ్
- ఎన్‌డిఎ నేతగా ఏకగ్రీవంగా ఎంపిక..గవర్నర్‌కు రాజీనామా
- నేటి ప్రమాణోత్సవానికి మోడీ, అమిత్ షా



**తదితరుల హాజరు**

పాట్నా,నవంబర్ 19 (అక్షరం న్యూస్)బిహార్‌లో నితీశ్ కుమార్ సారథ్యంలో ఎన్డీయే కొత్త ప్రభుత్వం గురువారం కొలువు తీరనుంది. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు ముగియనుండటంతో ముఖ్యమంత్రి పదవికి నితీశ్ కుమార్ బుధవారం సాయంత్రం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌ను సమర్పించారు. ఎన్డీయే సభ్యుల మద్దతు

మిగతా 2వ పేజీలో..

## ఐ బొమ్మ రవికి పోలీస్ కస్టడీ

**ఐదురోజుల కస్టడీకి కోర్టు అనుమతి**

హైదరాబాద్,నవంబర్ 19పైరసీ సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవి అరెస్టైన తరవాత పోలీసులు కస్టడీ కోరారు. ఈ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాన నిందితుడు రవి కస్టడీకి అనుమతిస్తూ హైదరాబాద్ నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసిం ది. ఐదు రోజుల కస్టడీకి అనుమతిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రేపటి నుంచి ఐబొమ్మ రవిని కస్టడీలోకి తీసుకుని పోలీసులు ప్రశ్నిం చనున్నారు. పైరసీ మాఫియాకు సంబంధించిన వివరాలు రాబట్టే పనిలో పోలీసులు

మిగతా 2వ పేజీలో..

# మారేడిమిల్లిలో మరో భారీ ఎన్‌కౌంటర్

➤ మొదటి పేజీ తరువాయి

మృతి చెందారు. మావోయిస్టు పార్టీ కమ్యూనికేషన్ టీం చీఫ్, సౌత్ జోనల్ కమిటీ మెంబర్ సురేష్ అలియాస్ రమేష్, ఏరియా కమిటీ సభ్యులు జాగరగొండ ఏరియా మిలిషియా కమాండర్ లోకేష్ అలియాస్ గణేలిష్ కూడా హతమయ్యారు. వీరితో పాటు జాగరగొండ డిప్యూటీ కమాండర్, ఏరియా కమిటీ సభ్యుడు శ్రీను అలియాస్ వాసు.. జాగరగొండ డివిజినల్ కమిటీ, ఏరియా కమిటీ సభ్యురాలు అనిత, ఇదే కమిటీలో సభ్యురాలు షమ్మి ఎన్‌కౌంటర్‌లో మరణించారు. మొత్తం ఏడుగురు మావోయిస్టులు మరణించినట్లు అధికారులు ధృవీకరించారు. వీరి తలలపై లక్షల రివార్డు ఉందని స్పెషల్ ఇంటలిజెన్స్ బ్యూరో చెబుతోంది. మారేడుమిల్లిలో ఎన్‌కౌంటర్, ఏపీలోని ఐదు జిల్లాల్లో పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన వివరాలను అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్హా మీడియాకు వివరించారు. మారేడుమిల్లిలో ఎన్‌కౌంటర్, ఏపీలో ఐదు జిల్లాలో పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన వివరాలను అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్హా మీడియాకు వివరించారు. అంతేకాకుండా ఈరోజు కూడా ఏజెన్సీలో నక్సల్స్, పోలీసులకు మధ్య కాల్పులు జరిగినట్లు తెలిపారు. ఉదయం ఏడు గంటల సమయంలో ఏజెన్సీలో కాల్పులు జరిగాయని.. ఏడుగురు నక్సలైట్స్ చనిపోయారని తెలిపారు. వీరిలో నలుగురు పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నారన్నారు. వారిని పూర్తిగా గుర్తించాల్సి ఉందని చెప్పారు. మారేడుమిల్లిలో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్ ప్రాంతానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఈఎన్‌కౌంటర్ జరిగినట్లు వెల్లడించారు. చనిపోయిన వారిలో జోగారావు అలియాస్ టెక్ శంకర్ ఒక్కరినే గుర్తించామని తెలిపారు. శ్రీకాకుళానికి చెందిన జోగారావు పదేళ్లుగా మావోగా ఉన్నారని.. ఇతర సమాచారాన్ని త్వరలోనే వెల్లడిస్తామని ఏడీజీ తెలిపారు. డీజీ ఇంకా మాట్లాడుతూ.. ఛత్తీస్‌గఢ్ నుంచి ఏపీకి రావాలని మావోయిస్టులు ప్రయత్నం చేస్తున్నారన్నారు. నిఘా వర్గాలు వారి కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. నవంబరు 17న కీలకమైన ఆపరేషన్ చేపట్టామని.. నిన్న మారేడుమిల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత హిడ్మా, మరో ఐదుగురు ఎన్ కౌంటర్‌లో చనిపోయినట్లు చెప్పారు. వాళ్ల నుంచి సేకరించిన సమాచారంతో ఎక్కడెక్కడ మావోయిస్టులు ఉన్నారని దృష్టి పెట్టామని అడిషనల్ డీజీ వెల్లడించారు. ఎన్టీఆర్, కృష్ణా, కాకినాడ, కోనసీమ, ఏలూరు జిల్లాల నుంచి యాభై మంది మావోయిస్టులను పట్టుకున్నట్లు తెలిపారు. ఎక్కడా ఎవరికీ ప్రమాదం జరగకుండా ఆపరేషన్ పూర్తి చేశామన్నారు. ఏపీ చరిత్రలో ఇంతమంది కీలక వ్యక్తులను పట్టుకోవడం ఇదే ప్రథమమన్నారు. కేంద్ర, రాష్ట్ర, ఏరియా, కమిటీ సభ్యులు, ప్లాటూన్ టీంలను పట్టుకున్నట్లు తెలిపారు. వారిని నుంచి వెపన్స్ 45, 272 రౌండ్స్, రెండు మ్యాగజైన్, 750 గ్రాముల వైర్, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. తమ ఫీల్డ్ సిబ్బంది ప్రణాళిక ప్రకారం ఆపరేషన్ పూర్తి చేశారన్నారని.. ఇందులో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఇంటెలిజెన్స్ విభాగం ఈ విషయంలో బాగా పని చేసిందని కొనియాడారు. ముందే సమాచారం వచ్చినప్పటికీ వారిపై నిఘా పెట్టామని.. వారి ఆలోచనలు, కార్యకలాపాలను గమనించినట్లు వివరించారు. అన్నీ సెట్ చేసుకున్నాక ఒకేసారి వారందరినీ పట్టుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొంతమంది ఇటీవల సరెండర్ అయ్యారని.. వాళ్ల ద్వారా సమాచారం వెళితే ఇబ్బందులు ఉంటాయని మావోలు భావించారన్నారు. అందుకే కొన్ని రోజులు షెల్టర్ తీసుకునేందుకు ఏపీలో పలు ప్రాంతాలను ఎంచుకున్నారనట్లు చెప్పుకొచ్చారు. మళ్లీ సమయం చూసి వాళ్ల ప్రాంతాలకు వెళ్లాలని నిర్ణయించుకున్నారని.. మావోల మూవ్‌మెంట్, ప్లాన్లపై ఇతర సమాచారం లేదన్నారు. హిడ్మాను పట్టుకున్నాక చంపామనే ప్రచారంలో నిజం లేదని అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్హా స్పష్టం చేశారు. మరోవైపు పట్టుబడ్డ 50 మంది మావోయిస్టులను కమాండ్ కంట్రోల్ రూమ్‌కు తరలించారు. భారీ భద్రత నడుమ మావోయిస్టులను ఏలూరు , కాకినాడ, కోనసీమ, కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల నుంచి కమాండ్ కంట్రోల్ రూమ్‌కు పోలీసులు తరలించారు. అలాగే ఆ పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరించారు. ఇప్పటికే 5 జిల్లాల ఎస్పీలు ,రేంజ్ ఐజీలు కమాండ్ రూమ్‌కు చేరుకున్నారు. మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న రైఫిల్స్, పిస్టల్స్, డిటోనేటర్లు, మ్యాగజైన్లు ,మొబైల్స్, సిమ్ కార్డులు,పెన్ డ్రైవ్‌లు, విప్లవ సాహిత్యం, హిడ్మా ఫోటోలను స్వాధీనం చేసుకుని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు పోలీసులు తరలించారు. మరోవైపు మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు. మిగిలిన మావోయిస్టులు లొంగిపోవడం మంచిదన్నారు. జర్నలిస్టులకు హిడ్మా లేఖ రాయడం గురించి తెలియదు. హిడ్మా ఎదురుకాల్పుల్లోనే చనిపోయారు. ఆయన్ను పట్టుకున్నాక చంపారనే విషయంలో వాస్తవం లేదు. మావోయిస్టు రహిత ఆంధ్రప్రదేశ్ కోసం కృషి చేస్తున్నాం. మావోయిస్టుల ప్లాన్ ఏంటో, కానూరులో ఎందుకున్నారో దర్యాప్తు చేస్తున్నాం. త్వరలో చాలా మంది లొంగిపోతారు. అరెస్టుల వల్ల భయపడాల్సిన అవసరం లేదు. ఛత్తీస్‌గఢ్‌లో చాలా చోట్ల దాడులు జరుగుతున్నాయి. దీంతో అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు మావోయిస్టులు వెళ్తున్నారు. ఈక్రమంలో వారు పట్టుబడుతున్నారని ఏడీజీ తెలిపారు.

# పాలనలో ఇందిరాగాంధీ ఓ రోల్‌మోడల్

➤ మొదటి పేజీ తరువాయి

తల్లి అవతరణ దినోత్సవం డిసెంబరు 9 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో అందజేయనున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంపిణీని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ఇందుకు నియోజకవర్గానికో ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి.. వారి వివరాలు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు, మున్సిపాలిటీల్లో 35 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తామని వివరించారు. ఇందిరమ్మ స్ఫూర్తితో మా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకునేలా ప్రోత్సహించాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలను యజమానులను చేశాం. మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు చేపట్టాం. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాం. రాజకీయాల్లోనూ మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తోంది. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరపున సారె పెట్టి గౌరవించాలని భావించాం. అందుకే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకోవాలి. మీరే బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటాలని సీఎం అన్నారు.

## మహిళల హక్కుల బలోపేతానికి కృషి

➤ మొదటి పేజీ తరువాయి

సమాజ పోకడల వల్ల కొన్నిసార్లు ఆచరణకు నోచుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు తమ హక్కులు తెలుసుకోలేని పరిస్థితి కొన్నిసార్లు ఎదురవుతోందని అంటూ, ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మహిళలకు విద్యా, ఉపాధి ఉద్యోగ, భద్రత విషయాల్లో ఎలాంటి ఫెసిలిటీస్ ఇవ్వాలి అన్న అంశాలపై చర్చించి నివేదిక రూపొందించాలని సూచించారు. మహిళా విధానము ఎలా ఉంటే బాగుంటుంది అనే అంశంపై రౌండ్ టేబుల్ కన్వరెన్స్ ద్వారా అభిప్రాయాలు తెలుసుకొని, ఇక్కడ వచ్చే సలహాలు, సూచన ప్రాతిపదికగా మరోసారి త్వరలో భారీ సదస్సును నిర్వహిస్తామని సీతక్క వెల్లడించారు. ఉన్నారులు, పిల్లలు, మహిళలు ఉపాధి విద్య అంశాల్లో ప్రభుత్వం ఇంకా ఏమి చేయాల్సి ఉందో తెలుసుకుంటామని చెప్పారు. ఎన్నో ఆటంకాలను ఛేదించి దేశ ప్రధానిగా ఈ దేశ అభివృద్ధిలో ముద్ర వేసిన ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలు ఆత్మగౌరవంతో జయగలరని ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళల ఆర్థిక సాధికారత కోసం తమ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వాలు చట్టాలు, విధానాలు తీసుకొచ్చుకునే విధంగా.. మీరిచ్చే సూచనలు సలహాలు ఉపయోగపడుతుందని, ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఒక చర్చ మాత్రమే కాదు..భవిష్యత్తు మహిళా విధానానికి పునాది వేసే చారిత్రక ఘట్టమని స్పష్టం చేశారు. సీనియర్ ఐఏఎస్ అధికారులు శైలజా రామయ్యర్, అనిత రామచంద్రన్, దివ్య , దాసరి హరిచందన లతో పాటు వివిధ రంగాల్లో ప్రముఖ మహిళా ప్రతినిధులు సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## సింగరేణి భవన్ వద్ద కవిత ఆందోళన

### అదుపులోకి తీసుకున్న పోలీసులు

హైదరాబాద్,నవంబర్ 19 నాంపల్లిలోని సింగరేణి భవన్ వద్ద ఆందోళనకు దిగిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ జాగృతి, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో సింగరేణి భవన్ ముట్టడికి యత్నించారు. సింగరేణి సమస్యలను పరిష్కరించలేని అసమర్థ ప్రభుత్వమని దుయ్యబట్టారు. కార్మికుల కోసం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈక్రమంలో.. కవితతో పాటు హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, అధ్యక్షుడు తిప్పారపు సారయ్య సహా పలువురు నాయకులను నాంపల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు. సింగరేణి భవన్‌ను కవిత ముట్టడిస్తున్నదన్న సమాచారంతో పోలీసుల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా.. పోలీసుల కళ్లుగప్పి ఆమె ఆటోలో సింగరేణి భవన్‌కు చేరుకుని ముట్టడికి ప్రయత్నించారు.

## నేడు బీహార్ సీఎంగా మరోమారు నితీశ్ ప్రమాణం

➤ మొదటి పేజీ తరువాయి

లేఖను గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వ ఏర్పాటుకు తమను ఆహ్వానించాలని గవర్నర్‌ను కోరారు. ఇందుకు గవర్నర్ సానుకూలంగా స్పందించారు. నితీశ్ రాజీనామాను వెంటనే ఆమోదించారు. నితీశ్ వెంట గవర్నర్‌ను కలిసి వారిలో ఎల్‌జేపీఆర్‌వీ చీఫ్ చిరాగ్ పాశ్వాన్, ఆర్ఎల్ఎం చీఫ్ ఉపేంద్ర కుష్వాహా తదితరులు ఉన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు దిశగా బుధవారం ఉదయం నుంచి పాట్నాలో వేగంగా పరిణామాలు చోటుచేసుకున్నాయి. జేడీయూ ఎమ్మెల్యేలు సమావేశమై పార్టీ శాసనసభా పక్ష నేతగా నితీశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీజేపీ లెజిస్లేచర్ పార్టీ నేతలు సైతం సమావేశమై పార్టీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా తిరిగి కొనసాగించాలని నిర్ణయించారు. అనంతరం ఎన్డీయే సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దిలీప్ జైస్వాల్, సామ్రాట్ చౌదరి, చిరాగ్ పాశ్వాన్, కేశవ్ ప్రసాద్ మౌర్య, విజయ్ కుమార్ సిన్హా, రాజు తివారి సహా ఎన్డీయేకు చెందిన 202 మంది ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఎన్డీయే లెజిస్లేచర్ పార్టీ నేతగా నితీశ్ కుమార్ పేరును సామ్రాట్ చౌదరి ప్రతిపాదించగా, ఎమ్మెల్యేలంతా బలపరిచారు. దీంతో నితీశ్ 10వ సారి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. ఈ సమావేశానంతరం నితీశ్ సారథ్యంలోని పలువురు నేతలు గవర్నర్‌ను కలుసుకున్నారు. మరోవైపు, నితీశ్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. పాట్నాలోని గాంధీ మైదానంలో 20వ తేదీ మధ్యాహ్నం 11.30 గంటలకు ప్రమాణస్వీకారం ఉంటుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు ఈ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరవుతున్నారు. దీంతో బిహార్‌లో నూతన ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. తదుపరి ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ ఖరారయ్యారు. ఈ మేరకు ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు.. తమ కూటమి నేతగా నితీశ్‌ను ఎన్నుకున్నారు. జేడీయూ సుప్రీం నితీశ్ కుమార్ ఎన్డీయే (జేడీయు) నేతగా బుధవారంనాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో ఆయన బిహార్ ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారానికి మార్గం సుగమమైంది.కొత్త మంత్రివర్గంలో బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా తిరిగి ఉప ముఖ్యమంత్రులుగా కొనసాగనున్నారు. ఈ మేరకు బీజేపీ ఎల్పీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే 243 స్థానాల్లో 202 స్థానాలు గెలుచుకుని అఖండ విజయం సొంతం చేసుకుంది. ఎన్డీయే ప్రధాన భాగస్వామ్య పార్టీ అయిన బీజేపీ 89 సీట్లు గెలుచుకుని బిహార్‌లో ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. ఆ తర్వాత స్థానంలో 85 సీట్లతో జేడీయూ నిలిచింది. ఎన్డీయే కూటమిలోని ఎల్‌జేపీఆర్‌వీ 19 సీట్లు, హెచ్ఏఎం 5, ఆర్ఎల్ఎం 4 సీట్లు గెలుచుకున్నాయి.

## రాష్ట్రంలో పెరుగుతున్న చలితీవ్రత

### ఏజెన్సీలో మరింత పడిపోతున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్,నవంబర్19 రాష్ట్రంలో చలిగాలుల తీవ్ర పెరుగుతోంది. దీనికితోడు రాత్రిపూట చలి పెరిగింది. ఏజెన్సీ జిల్లాల్లో చలి పంజావిసురుతోంది. కొన్ని జిల్లాలలో వచ్చే రెండు రోజులు తీవ్రమైన చలి గాలులు వీస్తాయని వాతావరణశాఖ ఒక ప్రకటనలో హెచ్చరించింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్‌లో ఎల్లో అలర్ట్ జారీ చేసినట్లు పేర్కొన్నది. ఆదిలాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆసిఫాబాద్, కుమ్రంభీం, నిర్మల్ జిల్లాలతోపాటు మరో ఐదు జిల్లాలలో తీవ్రమైన చలిగాలులు వీచే అవకాశం ఉన్నదని తెలిపింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4 నుంచి 5 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్-యూలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 6.8 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 7.8 డిగ్రీలు, రాజన్నసిరిసిల్ల జిల్లా రుద్రంగిలో 8.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్లు వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 14 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని, చలిగాలుల తీవ్రత నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరించారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 19నాటికి దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉన్నదని ప్రకటించింది. దీని ప్రభావంతో ఈ నెల 22న ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నదని వెల్లడించింది. ఇది వాయుగుండంగా మారే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. ఈ అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 24 నుంచి 27వరకు తెలంగాణ, కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపింది. చలికి వర్షాలు తోడైతే ప్రజల ఆరోగ్యం దెబ్బతినే అవకాశాలుంటాయని.. చిన్నారులు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని తెలిపింది.

## తెలంగాణలో పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

➤ మొదటి పేజీ తరువాయి

రాష్ట ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశాలు జారీ చేశారు.సోమవారం మంత్రిమండలి భేటీలో 'స్థానిక' ఎన్నికలపై విస్తృతంగా చర్చ జరిగింది. రిజర్వేషన్ల అమలు, రాష్ట్ర హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలు, న్యాయనిపుణుల సలహాలపై పంచాయతీరాజ్‌శాఖ నివేదిక ఇవ్వగా దానిపై మంత్రులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈనెల 24న హైకోర్టులో విచారణ గురించి చెప్పారు. మార్చి 31లోపు పంచాయతీ ఎన్నికలను పూర్తి చేస్తేనే కేంద్ర ఆర్థిక సంఘం నుంచి నిధులు విడుదలయ్యే అవకాశం ఉందన్నారు.

## అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు

➤ మొదటి పేజీ తరువాయి

లేకున్నా... ఆయన ప్రేమ మనతోనే ఉంది. సత్యసాయి బోధనల ప్రభావం దేశమంతా కనిపిస్తోంది. కోట్ల మంది ఆయన భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ప్రేమ సూత్రాలు ఎందరినో ఆలోచింపజేశాయన్నారు. బాబా బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. 'అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు'.. ఇదే ఆయన నినాదం. చాలా మంది జీవితాలను సత్యసాయి సమూలంగా మార్చేశారు. లక్షల మందిని సేవామార్గంలో నడిపించారు. ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారు. పుట్టపర్తి పవిత్ర భూమిలో ఏదో మహత్తు ఉంది. సత్యసాయి సంస్థలన్నీ ఇలాగే ప్రేమను పంచుతూ వర్ధిల్లాలని మోదీ అన్నారు. అంతకు ముందు సత్యసాయి జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ప్రధాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెండూల్కర్,నటి ఐశ్వర్యారాయ్ తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తికి రావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. సత్యసాయి జయంతి వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టమని పేర్కొన్నారు. సత్యసాయి బాబా బోధనలు ఎంతోమందికి మార్గం చూపాయని కొనియాడారు.ప్రేమ, శాంతితో కూడిన వసుధైక కుటుంబ భావన సత్యసాయిదని తెలిపారు. విశ్వశాంతి, విశ్వసేవను బాబా మనకు చాటి చెప్పారని అన్నారు. మానవ జీవితంలో సేవ చాలా ముఖ్యమని సత్యసాయి చెప్పారని గుర్తుచేశారు. అందరినీ ప్రేమించాలి.. అందరికీ సేవ చేయాలి.. ఇదే బాబా నినాదమని వివరించారు. గుజరాత్ భూకంపం వచ్చినప్పుడు బాబా సేవాదళ్ సేవలందించిందని గుర్తుచేశారు. పేదలకు ఎప్పుడు ఆపద వచ్చినా.. బాబా సేవాదళ్ ఆదుకుంటుందని ప్రశంసించారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలందించారనిపేర్కొన్నారు.

## ఐ బొమ్మ రవికి పోలీస్ కస్టడీ

➤ మొదటి పేజీ తరువాయి

ఉన్నారు.వారం రోజుల పాటు ఇమంది రవిని కస్టడీకి ఇవ్వాలని నాంపల్లి కోర్టులో సైబర్ క్రైమ్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న జడ్జి.. రవిని ఐదు రోజుల పాటు పోలీసు కస్టడీకి అనుమతించారు. కస్టడీ విచారణలో మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ కేసుపై ఈడీ దృష్టి సారించింది. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పైరసీ మూవీ రాకెట్ ఐబొమ్మ కీలక సూత్రధారి రవిని సైబర్ క్రైమ్ పోలీసులు గత శనివారం కూకట్‌పల్లిలో అరెస్టు చేశారు. ఓటీటీ వేదికల్లోని కంటెంట్ సహా కొత్తగా రిలీజ్ అయిన సినిమాలు పైరసీ చేస్తూ సినీ పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగించాడు. గత ఏడేళ్లుగా ఐ బొమ్మ, బప్పం, ఐవిన్, ఐరాధ టీవీ పేర్లతో వెబ్‌సైట్లు నిర్వహించాడు.

## భూమి విషయంలో ఎస్ఐ జోక్యం

### ట్యాంక్ ఎక్కి మహిళ నిరసన

మహబూబాబాద్,నవంబర్ 19 తమ భూమి తమకు చెందకుండా ఎస్సై అడ్డుపడుతున్నాడంటూ, దీని వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఓ మహిళ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపింది. తమ భూమి విషయంలో ఎస్ఐ జోక్యంపై చర్యలు తీసుకోవాలని కోరింది. అయితే పోలీసులు నచ్చ చెప్పి ఆమెను దింపారు. మహిళ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రానికి చెందిన మంగళంపల్లి ప్రసాద్‌కు ఇద్దరు సోదరులు. తమ తండ్రి వారసత్వంగా వచ్చిన 22 గుంటల వ్యవసాయ భూమిని ముగ్గురికి కాకుండా.. ఇద్దరికే మాత్రమే పంపిణీ చేశారు. దీంతో ప్రసాద్.. గత నెలలో తొర్రూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీన్ని పట్టించుకోకుండా ఎస్సై ఉపేందర్.. ప్రసాద్, ఆయన భార్య ఏకాంతను ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. వారికి రావాల్సిన ఏడు గుంటల భూమిని దక్కకుండా చేస్తున్నాడని ఏకాంత.. తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కి నిరసన తెలిపింది. సమాచారం అందుకున్న పోలీసులు.. సంఘటన స్థలానికి చేరుకుని ఆమెకు నచ్చ చెప్పి.. కిందికి దింపేందుకు ప్రయత్నాలు చేశారు.

## జిల్లాలో 40 రోజులు జరగనున్న బడి బయట విద్యార్థుల సర్వే



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

తెలంగాణ సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశానుసారం పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 20 నుండి డిసెంబర్ 31 వ తేదీ వరకు బడి బయట పిల్లల సర్వే జరగనుంది. జిల్లాలోని ఏడు మండల లకు చెందిన మండల విద్య అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు మరియు సి ఆర్ పి, ఏం ఐ ఎస్, సి సి ఓ, ఐ ఈ ఆర్ పి లకు రామగుండం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్ టి పి సి లో రామగుండం మండల విద్యాధికారి జింక మల్లేషం అధ్యక్షతన బుధవారం నాడు సర్వే మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ కు ముఖ్య అతిథిగా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ షేక్ పాల్గొని బడి బయట పిల్లల సర్వే 40 రోజులు జరుగుతుంది అని, 6 నుండి 14, 15 నుండి 19 వయస్సు గల విద్యార్థుల సర్వే చేయడం జరుగుతుంది, కాంప్లెక్స్ పరిధిలోని హాబిటేషన్ లో సర్వే నిర్వహించాలని, ప్రతి పాఠశాలలో 30 రోజులు బడికి రాకుండ ఉన్న విద్యార్థి ని బడి బయటి విద్యార్థి గా గుర్తించాలని వారిని ప్రబంద్ పోర్టల్ లో నమోదు చేసి పాఠశాలలో చేర్పించాలని, పాఠశాలల నుండి రిపోర్ట్ తీసుకోవాలని అన్నారు, 15 నుండి 19 సంవత్సరల వయస్సు గల విద్యార్థులను ఓపెన్ టెన్త్ ఇంటర్ లో చేర్పించాలని సూచించారు.

## 'షీ టీమ్స్ మహిళ భద్రతకు ఆపన్న హస్తం



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు,పెద్దపెల్లి షీ టీమ్, గోదావరిఖని, శ్రీనగర్ కాలనీ లోని గౌతమి ఐటీఐ కాలేజీ విద్యార్థులకు షీ టీం ఇంచార్జ్ ఎస్ఐ లావణ్య ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించి యువతులు భద్రంగా, నిస్సంకోచంగా జీవించేలా తెలంగాణ పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన షీ టీమ్స్ అవగాహన కార్యక్రమాలు బుధవారం జరిగింది. మహిళలపై జరిగే ఈవ్ టీజింగ్, హరాస్మెంట్, స్టాకింగ్, సోషల్ మీడియా వేధింపులు వంటి ఘటనలను అరికట్టడానికి తీసుకుంటున్న చర్యలపై అవగాహనా కల్పించారు. ఎస్ ఐ మాట్లాడుతూ...మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, అనగా డ్రగ్స్ మరియు చెడు అలవాట్లకు అబ్బాయిలు దూరంగా ఉండాలని, అమ్మాయిల జోలికి వెళ్తే ఎలాంటి చర్యలు తీసుకోబడుతాయానీ తెలిపారు.పబ్లిక్ ప్లేసులు, పాఠశాల, కాలేజీలు, బస్ స్టాండ్లు, మార్కెట్లలో గస్తీ, మొబైల్ పట్రోలింగ్ తో పాటు సోషల్ మీడియా ద్వారా వచ్చే ఫిర్యాదులను వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా ఎలాంటి సంకోచం లేకుండా డయల్ 100, షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని అదేవిదంగా సోషల్ మీడియా అకౌంట్ల ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, స్నేహలత, మరియు , ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామగుండం నగరపాలక సంస్థలో వరల్డ్ టాయిలెట్ డే



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

"వరల్డ్ టాయిలెట్ డే " పురస్కరించుకొని బుధవారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో గోదావరిఖని బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న ప్రజా మరుగు దొడ్ల వద్ద మాస్ క్లీనింగ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , సానిటరీ ఇన్స్పెక్టర్ , నాగ భూషణం , సంపత్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , వార్డు అధికారులు , వార్డు అసిస్టెంట్ లు , సానిటరీ జవాన్లు, ఎకో వారియర్స్ ప్రతినిధులు కరుణాకర్ తదితరులు శ్రమదానం చేసి మరుగుదొడ్ల ఆవరణ లోపలా , బయటా శుభ్రం చేశారు.

## కూల్చిన చోటే ఆలయాన్ని నిర్మించిన ఆటో యూనియన్ నాయకులు ....!





- **ఆలయ పునప్రతిష్టాపన కార్యక్రమంలో బిజెపి రామగుండం ఇంచార్జ్ లికందుల సంధ్యారాణిలి..**

జ్యోతి నగర్ ఎన్ టి పి సి నవంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జిఎం కాలనీ ఆటో స్టాండ్ వద్ద కూల్చివేసిన మైసమ్మ గుడిని జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య మరియు ఆటో యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో పలువురి సహకారంతో నిర్మించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రామగుండం బిజెపి ఇన్చార్జి కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆలయం లో పూజా కార్యక్రమాలు నిర్వహించి పునప్రతిష్టాపన చేయడం జరిగింది..ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ... ప్రజల భక్తి భావాలను అవమానించిన ఈ చర్యను హిందూ సమాజం తీవ్రంగా ఖండిస్తోంది అన్నారు..దేవాలయాల కూల్చివేత హిందూ భావజాలంపై చేసిన దాడి అని, భక్తుల నమ్మకాన్ని ఎవరూ దెబ్బతీయలేరని తెలిపారు.

ఈ నేపథ్యంలో, కూల్చివేత జరిగిన అదే ప్రదేశంలో తిరిగి ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చిన భక్తులు మరియు ఆటో యూనియన్ నాయకులని ఈ సందర్భంగా అభినందించారు..వారి సేవాభావం ప్రత్యేకంగా ప్రశంసనీయమైనది అన్నారు...ప్రజలతో కలిసి, దేవాలయాల పునర్నిర్మాణం కోసం బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుంది అని అన్నారు...ఈ సంఘటనపై పార్టీ తరపున ఆమె తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భక్తుల హక్కులను కాపాడే దిశగా బీజేపీ పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టంచేశారు...ఈ కార్యక్రమంలో జనగామ ఆటో స్టాండ్ అధ్యక్షులు గుండెబోయిన గట్టయ్య చిందాం భాస్కర్, రమేష్, బీజేపీ నాయకులు మచ్చ విశ్వాస్, బండారి శ్యామ్, ఓంకర్ భరత్,గంగరాజు, కొమురవెల్లి విశ్వనాధ్ కాలనీ వాసులు పుట్ట నాగరాజు, శ్రీను ,కొండా రవి, సాంకే లింగయ్య, ఉదరి తిరుపతి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు..

## గుంతల రోడ్లు, పారిశుద్ధ్యంపై డిజిటల్ క్యాంపెయిన్ చేసినా స్పందన కరువు

- **తాగునీటి సమస్యలపై బీఆర్ఎస్ పోరు: ఎంపీడీఓకు వినతిపత్రం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి /19 నవంబర్/ అక్షరం న్యూస్:భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చుంచుపల్లి మండలంలో తీవ్రంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంపీడీఓ కార్యాలయాన్ని ముట్టడించి, వినతిపత్రం సమర్పించారు.జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు శ్రీ రేగా కంతారావు గారి పిలుపు మేరకు మండలంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షులు గూడెల్లి యాకయ్య మరియు ముత్యాల రాజేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకున్నారు.ప్రభుత్వంలో కదలిక కరువు

మండలంలో రోడ్లు పూర్తిగా గుంతలమయంగా మారి ప్రయాణానికి తీవ్ర ఆటంకాలు కలిగిస్తున్నాయని, గతంలో ఈ సమస్యలపై పలుమార్లు డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహించినా కూడా ప్రభుత్వంలో ఎటువంటి కదలిక రాలేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రోడ్ల మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.అదేవిధంగా, మండలంలోని గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య పనులు నత్తనడకన నడుస్తున్నాయని, దీంతో ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మంచినీటి సరఫరా కూడా మూడు నుంచి నాలుగు రోజులకు ఒకసారి మాత్రమే వస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యలపై యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని వారు ఎంపీడీఓ కార్యాలయ అధికారిణి సిహెచ్ సుభాషిని గారికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శాంతి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రంగరాజు రాజేష్ , సాగర్, రమేష్, శ్రీకాంత్ నాయక్, రవి, మనోహర్, దీపక్, మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్, ఎండి యూసుఫ్, కలకోట ఐలయ్య, బోనగిరి శ్రీకాంత్, తాతారావు, ధరావత్ నాగమణి, బావుసతీష్, మునావర్, అజర్, రవితేజ, గూడెల్లి ముఖేష్, సుమంత్, చుంచుపల్లి మైనారిటీ నాయకులు హైమద్ రామంచి శీను, శివ, మాచర్ల ప్రదీప్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గోదావరిఖనిలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం రోజున మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దూళికట్ట సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నేతలు, కార్యకర్తలు నివాళులు అర్పించారు.రామగుండం నియోజకవర్గ శాసనసభ్యుడు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొని ఇందిరా గాంధీ సేవలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ చేసిన సేవలు అమోఘమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇల్లు లేని పేదలకు గృహాలు, భూమిలేని నిరుపేదలకు భూములు పంచి ప్రజల హృదయాల్లో 'ఇందిరమ్మ'గా చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు. పేదల పట్ల ఆమె చూపిన సహచర్యం, ధైర్యసాహసాలు ఉక్కు మహిళగా ఆమెను నిలబెట్టాయని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహంకాళి స్వామి కాల్వ లింగస్వామి బొంతల రాజేష్ చింతల రాజిరెడ్డి ముస్తఫా తిప్పారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం అండర్ బ్రిడ్జిలో లైటింగ్ ఏర్పాటు



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం రైల్వే స్టేషన్కు వెళ్లే దారిలోని అండర్ బ్రిడ్జ్లో గత కొన్ని సంవత్సరాలుగా లైటింగ్ లేకపోవడం వల్ల ప్రజలు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, డివిజనల్ రైల్వే సభ్యుడు అనమాస శ్రీనివాస్ జీన్స్ మున్సిపాలిటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.

వెంటనే స్పందించిన కమిషనర్ రైల్వే అధికారులతో మాట్లాడి అవసరమైన అనుమతులను పొందారు. అనంతరం ఈరోజు అండర్ బ్రిడ్జ్లో లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు.ఈ చర్యపై అనమాస శ్రీనివాస్ జీన్స్ మున్సిపల్ అధికారులు, రైల్వే అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

# కొత్తగూడెం కార్పొరేషన్ లోని సమస్యలు పరిష్కరించాలి

- గుంతలు పడ్డ రోడ్లు బాగు చేయాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన
- కొత్తగూడెం కార్పొరేషన్లో సమస్యలు పరిష్కరించాలని వినతి
- ఎన్నో వినతి పత్రాలు ఇచ్చినా అధికారుల తీరులో మార్పు రాలేదు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్: కాపు సీతాలక్ష్మి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 19/అక్షరం న్యూస్:

కొత్తగూడెం కార్పొరేషన్ వ్యాప్తంగా గుంతలు పడ్డ రోడ్లను బాగు చేయాలని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేసారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు స్థానిక ఎన్నికల పార్టీ ఇంచార్జి వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు స్థానిక సమస్యలపై నిరసన కార్యక్రమం చేపట్టామని కాపు సీతాలక్ష్మి తెలిపారు.

బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి రామవరం గోధుమ వాగు బ్రిడ్జి మీద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ గత మూడు నెలల కాలం నుంచి భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా గుంతలమయమైన రోడ్లను బాగు చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టడం జరిగిందని. రోడ్లు బాగు చేయాలని అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా అధికారుల తీరులో మార్పు రావడం లేదని మండిపడ్డారు. కొత్తగూడెం వ్యాప్తంగా ఎక్కడ గుంతలకు మరమ్మతులు చేసిన దాఖలాలు లేవన్నారు. తక్షణమే కొత్తగూడెం కార్పొరేషన్ వ్యాప్తంగా గుంతలు పడ్డ రోడ్లను బాగు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని, రామవరంలోని శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాల పార్కును అభివృద్ధి చేయాలని కోరారు. కార్పొరేషన్ పరిధిలో కోతులు, కుక్కల బెడద తగ్గించాలని తెలిపారు. రామవరం వనమా పార్కు నేమ్ బోర్డును సరి చేయాలని, పర్యవేక్షణ లోపం కారణంగా మరుగున పడ్డ మరుగుదొడ్లకు మరమ్మతులు చేయాలని స్పష్టం చేశారు. కార్పొరేషన్ వ్యాప్తంగా పాడయిన చోట స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం తవ్విన సీసీ రోడ్లను తిరిగి నిర్మించి పంపు కనెక్షన్లు ఇవ్వాలన్నారు. మూలనపడ్డ పారిశుద్ధ్య ట్రాలీలకు మరమ్మతులు చేసి వార్డుల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ కార్మికులకు ఇవ్వాల్సిన సామాగ్రిని అందజేయాలని పేర్కొన్నారు. అనంతరం కొత్తగూడెం కార్పొరేషన్ కమీషనర్ అందుబాటులో లేకపోవడంతో , మేనేజర్ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, మాజీ కౌన్సిలర్లు ప్రసాద్, అంబుల వేణు, తోగరు రాజశేఖర్, తాండ్ర శీను, పల్లపురాజు దూడల కిరణ్, హుస్సేన్, పిల్లి కుమార్, రామిళ్ళ మధు, మునీర్, తమ్మిశెట్టి అశోక్, మద్దెల సుధీర్, వెంకటరమణ, రిజ్వాన్, అజ్మీర విజయ్, బుద్ధి మధుసూదన్ రావు, పేరం సందేశ్, వంటేరు కళ్యాణ్, పూర్ణచందర్ నాయక్, మనోజ్, సిద్దు, అనీష్, హైమద్, అజ్జు, రిజ్జు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పంట అవశేషాలు కాల్చొద్దు





- రైతు భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది
- మండల వ్యవసాయ శాఖ అధికారి అలివేణి
- ..భూమి, పర్యావరణం, ఆరోగ్యానికి భారీ నష్టం
- రైతులు సహకరించాలని ఏవో అలివేణి విజ్ఞప్తి

పెద్దపల్లి రూరల్, నవంబర్ 19 అక్షరం న్యూస్‌బీ

పంటచేలలో పంట అవశేషాలను కాల్చడం వల్ల జిల్లా రైతులకు, భూమికి, పర్యావరణానికి తీవ్ర దుష్ప్రభావాలు కలుగుతున్నాయని పెద్దపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి కాంతాల అలివేణి హెచ్చరించారు.

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ ఆమె ఇలా తెలిపారు:

పంట అవశేషాల దహనం వల్ల జరిగే నష్టాలు

భూమి సారవంతత తగ్గుతుంది

పంట అవశేషాల్లో ఉండే సూక్ష్మక్రిములు, సేంద్రీయ పదార్థాలు భూమి సారాన్ని పెంచుతాయి. ఇవి కాలిపోవడంతో భూమి శక్తి తగ్గిపోతుంది.

సేంద్రియ కార్బన్ నష్టం

నేల ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమైన కార్బన్ కాలిబూడిదగా మారిపోతుంది. దీని వల్ల నేల కట్టుబడి కాఠిన్యం పెరుగుతుంది.

సూక్ష్మజీవుల నాశనం

నేలలో ఉన్న లాభదాయకమైన జీవులు, ఫంగస్, పూపల్స్ వంటి పురుగులు దహనం వల్ల చనిపోతాయి.

గాలి కాలుష్యం పెరుగుదల

పొగలో ఉండే 10, 2.5 కణాలు తీవ్రమైన వాయు కాలుష్యానికి దారితీస్తాయి. శ్వాసకోశ సమస్యలు అధికమవుతాయి.

పశువుల మనుషుల ఆరోగ్యానికి హాని

పొగలోని విషపూరిత రసాయనాలు పశువుల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. పిల్లలు, పెద్దవారిలో శ్వాసకోశ సమస్యలు పెరుగుతాయి.

రోగాలు, పురుగులు పెరుగుతాయి

కాల్చడం వల్ల కొన్ని పురుగుల జీవచక్రం అడ్డంకి అవుతుందనే అపోహ ఉంది. కానీ వాస్తవానికి నేలలోని జీవ సంరక్షణకు నష్టం జరుగుతుంది.

కాల్చడం బదులు రైతులు చేయాల్సినవి

మండల వ్యవసాయ శాఖ అధికారి కాంతాల అలివేణి సూచనలు:

పంట అవశేషాలను భూసారానికి ఉపయోగించే సేంద్రియ ఎరువులుగా మార్చాలి.

అవశేషాలను లిలిసూక్ష్మజీవ ద్రావణం (జీవామృతం, సూదామృతం)లిలితో కలిపి కుండీ కలపాలి.

హ్యాపీ సీడర్, రొటావేటర్, మల్చింగ్ వంటి పద్ధతుల్ని ఉపయోగించాలని సూచించారు.

ప్రభుత్వం అందించే రివర్స్ హ్యాపీ సీడర్ సబ్సిడీ పరికరాలు వినియోగించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

బాధ్యత రైతులదే భూమిని కాపాడాలి

“భూమి మనకు ఇచ్చే ఆస్తి కాదు, మన పిల్లలకు అప్పగించే బాధ్యత” అని అలివేణి తెలిపారు. పంట అవశేషాలను కాల్చకుండా, ప్రకృతి అనుకూలమైన పద్ధతులతో వ్యవసాయం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు.



## మార్కెట్ చైర్ పర్సన్ కుటుంబానికి పరామర్శ



పెద్దపల్లి టౌన్ నవంబర్ 19 అక్షరం మీదబీ

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప సురేందర్ దంపతుల కుమారుడు విశ్వతేజ ఇటీవల మృతి చెందగా, పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు బుధవారం ఈర్ల స్వరూప సురేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించారులి ఈర్ల విశ్వతేజ చిత్రపటానికి పూలు వేసి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సాక్షి స్టాఫ్ రిపోర్టర్ గుడ్ల శ్రీనివాస్, కోశాధికారి, వార్త స్టాప్ రిపోర్టర్ అరెల్లి మల్లేష్, నమస్తే తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ అంకరి ప్రకాష్, సాక్షి టీవీ రిపోర్టర్ లైసెట్టి రాజు, సిటీ న్యూస్ రిపోర్టర్ దుర్గం లక్ష్మణ్, సిటీ న్యూస్ %దీతీఎ% న్యూస్ రిపోర్టర్ తిర్రి సుధాకర్ గౌడ్, 6టీవీ రిపోర్టర్ మారుపాక అంజి, మహా న్యూస్ రిపోర్టర్ సంకె రాజు, మెగా 9 రిపోర్టర్ ఆవునూరు సంపత్, ఐ న్యూస్ రిపోర్టర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో ఆయిల్ పామ్‌కు ఊపు వరికి ప్రత్యామ్నాయం

- 30 ఏళ్ల బంగారు పంట
- ..పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు



పెద్దపల్లి రూరల్, నవంబర్ 19 అక్షరం న్యూస్!

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం జిల్లా ఉద్యాన, వ్యవసాయ, సహకార శాఖల ఆధ్వర్యంలో తిరుమల ఆయిల్ కంపెనీ సంయుక్తంగా ‘ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు’ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావు హాజరై రైతులతో మాట్లాడారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ,“జిల్లాలో సంప్రదాయంగా సాగు చేసే వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు ఎంతో లాభదాయకం. ఒక ఎకరం వరికి అవసరమైన తాగునీటితో మూడు ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయవచ్చు. నీటి వినియోగం తక్కువ, లాభాలు ఎక్కువ. ఈ పంట విస్తరణతో పెద్దపల్లి జిల్లా ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందుతుంది” అని వివరించారు. తిరుమల ఆయిల్ కేం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో కేషు కల్యాణ్ మాట్లాడుతూ“జిల్లాలో ఏర్పాటు చేస్తున్న ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ పనులు వచ్చే ఆరు నెలల్లో పూర్తి అవుతాయి. ప్రతి 10 కిలోమీటర్ల పరిధిలో ఒక కలెక్షన్ సెంటర్ ఏర్పాటు చేస్తాం. గెలలు కోత తర్వాత మూడు రోజుల్లోనే ప్రభుత్వ నిర్ణయించిన ధరను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తాం. ఒకసారి నాటితే 30 సంవత్సరాల పాటు నిరంతర ఆదాయం అందించే పంట ఇది” అని రైతులను ఆయిల్ పామ్ సాగు వైపు ఆకర్షించారు. కార్యక్రమంలో పాక్స్ చైర్మన్, డైరెక్టర్లు, డీఎఓ శ్రీనివాస్, డీసీఓ శ్రీమల, ఉద్యాన అధికారి సుంకే మహేష్, వ్యవసాయ అధికారి నాగార్జున, పాక్స్ సీఈఓ కోలేటి శ్రీనివాస్, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ జీల అజయ్ యాదవ్ సహా గ్రామీణ రైతులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ పుట్టినరోజు వేడుకలు

- వనమా రాఘవేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజ్యసభ సభ్యులు : వద్దిరాజు రవిచంద్ర



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/పాల్వంచ/ నవంబర్ 19/అక్షరం న్యూస్: బుధవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ పుట్టినరోజు సందర్భంగా పలువురు జనందిన శుభాకాంక్షలు తెలిపారు. వనమా రాఘవేందర్ పుట్టినరోజు సందర్భంగా పాల్వంచ లోనీ వారి నివాసం వద్ద బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రాఘవ ను శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల సంప్రదాయాలను తెలిపేలా సదర్

- 29న పెద్దపల్లిలో ఉత్సవాలు..




పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 19 అక్షరం న్యూస్

యాదవుల సంప్రదాయాలను ప్రపంచానికి తెలిపేలా సదర్ ఉత్సవాలను చేపట్టనున్నట్లు సదర్ ఉత్సవ సమితి పెద్దపల్లి జిల్లా చైర్మన్ మేకల విజయ్ కుమార్ యాదవ్ తెలిపారు. ఈమేరకు ప్రెస్ క్లబ్బులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు సంఘ నాయకులతో కలిసి విజయ్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నవంబర్ 29న సదర్ ఉత్సవాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఉత్సవాన్ని విజయవంతం చేయడంలో భాగంగా భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాలోని యాదవ సంఘాల నేతలు, కులబాందవులు, యువజన కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సదర్ ఉత్సవాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. సదర్ ఉత్సవంతో యాదవుల శక్తి, సామర్థ్యాలను చూపించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సభ్యులు రాజం మహంతక్రిష్ణ యాదవ్, పెంజర్ల రాకేష్, ఆవుల సంతోష్, కొమ్మ సతీష్, నర్ర సాయిక్రిష్ణ, పోలురాజు, మానుక శ్రీనివాస్, కత్తెర్ల కొమురయ్య, రాజం శివరామక్రిష్ణ, శిలారపు మహేష్, చిటవేన ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## పొగ మంచు వాతావరణంలో వాహనదారులు జాగ్రత్త

- దట్టమైన పొగమంచు కురిసే సమయంలో ప్రయాణాలు శ్రేయస్కరం కాదు జిల్లా ఎస్పీ: రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 19/అక్షరం న్యూస్: శీతాకాలంలో దట్టమైన పొగమంచు కారణంగా రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు సరిగ్గా కనపడవని, వాహనదారులు తమ భద్రతను దృష్టిలో ఉంచుకుని అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. రహదారులపై పొగమంచు కురిసే సమయంలో వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా ఎస్పీ పలు సూచనలు చేసారు. తెల్లవారుఝామున దట్టమైన పొగమంచు కురిసే సమయంలో ప్రయాణాలు చేయడం శ్రేయస్కరం కాదనీ, ప్రయాణాన్ని వాయిదా వేసుకోవడం మంచిదన్నారు. వాహనాలను నిదానంగా నడపాలని, వేగంగా వెళ్లడం అత్యంత ప్రమాదకరమని, మీ వాహనం యొక్క ఫాగ్ లైట్లు, పార్కింగ్ లైట్లతో పాటు తక్కువ-బీమ్ హెడ్‌లైట్లను మాత్రమే ఉపయోగించడం మంచిదని, కారులో హీటర్ ను ఆన్ చేసుకుని, ఎల్లప్పుడూ అద్దాలు శుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలనీ, ముందు వెళుతున్న వాహనానికి కనీస దూరాన్ని పాటిస్తూ, ఆ వాహన సిగ్నల్స్ ను గమనిస్తూ ఉండాలనీ, పొగమంచు అధికంగా కురిసే సమయంలో ఓవర్ టేక్ చేయడం మంచిది కాదన్నారు. అత్యవసరంగా రోడ్డు ప్రక్కన ఆగాల్సి వస్తే, రోడ్డుకు దూరంగా ఆపి, హజార్డ్ లైట్లను వేసి ఉంచాలనీ సూచించారు.

## పాల్వంచ మండలంలో అస్తవ్యస్తంగా రోడ్లు, డ్రైనేజీలు

- రోడ్లు, డ్రైనేజీలకు వెంటనే మరమ్మతులు చేయాలనీ పాల్వంచ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన
- ఎంపీడీవోకు వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంతపురి రాజు గౌడ్, కాంపెల్లి కనకేష్ పటేల్,



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ నవంబర్ 19/ అక్షరం న్యూస్:

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఈరోజు వరకు రోడ్లపై తట్టెడు మట్టి పోయట్లేదు, కొత్త రోడ్ల నిర్మాణం చేయడం లేదనీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంతపురి రాజు గౌడ్, కాంపెల్లి కనకేష్ పటేల్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా నాయకులు మంతపురి రాజు గౌడ్, కాంపెల్లి కనకేష్ పటేల్, కాలేరు సింధు తపస్వి లు మాట్లాడుతూ పాల్వంచ మండలంలోని 36 గ్రామపంచాయతీలలో రెండు సంవత్సరాల నుండి ఎన్నికలు నిర్వహించకపోవడం వలన పాలకవర్గాలు లేక గ్రామాలలో అభివృద్ధి కుంటుపడి, రోడ్లు మొత్తం గుంటలమయంగా మారి రోడ్డుకు ఇరుపక్కల పిచ్చి చెట్లు మొలిసి రహదారులని అస్తవ్యస్తంగా మారాయనీ డ్రైనేజీలలో చెత్త, చెదారం, మురుగునీరు పేరుకుపోయి దుర్గంధంగా తయారయ్యాయని, తక్షణమే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలను ఏర్పాటు చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు. ఈ యొక్క సమస్యలపై భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు బుధవారం పాల్వంచ మండలంలోని పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని పాల్వంచ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంతపురి రాజు గౌడ్, కాంపెల్లి కనకేష్ పటేల్, కాలేరు సింధు తపస్వి ల ఆధ్వర్యంలో పాల్వంచ ఎంపీడీవో ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ్లోత్ రంజిత్, మారుమూళ్ల కిరణ్, పూజల ప్రసాద్, కొట్టే రాఘవేంద్ర (రవి), తోట లోహిత్ సాయి, కాలేరు అఖిల్ మహర్షి, తోట ప్రవీణ్, పోసారపు అరుణ్ కుమార్, మహమ్మద్ ఆదిల్, కుమ్మరి కుంట్ల వినోద్, గిద్దలూరి శివ సాయి, కూరెల్లి మురళీమోహన్,దాసరి సురేష్ నడిగట్ల రంజిత్, ఎస్ కె. రియాజ్, వరపర్ల జీవన్, అనిల్, ఫరీద్, షారుక్, మున్నా, హసీబ్, షరీఫ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# శత్రుదేశాలను వణికించిన ధీరవనిత ఇందిరాగాంధీ

- భారత్ ను శక్తివంతమైన దేశంగా నిలబెట్టిన మహానుభావురాలు
- దేశ ప్రయోజనంపై రాజీ పడని ధైర్యం ఆమె సొంతం
- నిరుపేదలకు కూడు గూడు కల్పించిన మానవతామూర్తి..
- దేశాన్ని బలపర్చే శక్తి కాంగ్రెస్ సిద్ధాంతాల్లోనే ఉంది.. టిపిసిసి సభ్యులు జె.బి. శౌరి
- జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 19/ అక్షరం న్యూస్: పేదల దారి చూపిన దివ్యనాయకురాలు, దేశ రాజకీయాల్లో దుమ్మురేపిన లెజెండరీ నాయకత్వ ప్రతిభ భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీకే సాధ్యమని

టిపిసిసి సభ్యులు జె.బి. శౌరి పేర్కొన్నారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు కొత్తగూడెం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.డి గౌస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా త్రీటౌన్ వద్ద గల ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూలుజల్లి ఆమె సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జె.బి. శౌరి మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ పేరు వినగానే శత్రువులు వణికే నాయకత్వం గుర్తుకు వస్తుందని, దేశ ప్రయోజనంపై రాజీ పడని ఆ ధైర్యం, ఆ విజన్%ా% భారత్‌ను శక్తివంతమైన దేశంగా నిలబెట్టిన ఆ మహానుభావురాలని ఈ దేశం ఎన్నటికి మరువదన్నారు. పేదలకు బ్రతుకునీడినీ, రైతుకు గౌరవాన్నీ, మహిళలకు సాధికారతనీ ఇచ్చిన నాయకురాలు ఇందిరమ్మ అని, దేశానికి ఏ ప్రమాదం ఎదిరించినా వెనక్కి తగ్గని నాయకురాలని, నేటి రాజకీయాల్లో ధైర్యవంతమైన, స్పష్టమైన నిర్ణయాలు తీసుకునే నాయకత్వం ఆమెదేనని గుర్తుచేశారు. నకిలీ వాగ్దానాలతో, నాటకీయ రాజకీయాలతో దేశాన్ని మభ్యపెట్టే నాయకులు చాలా మంది వస్తారని, కానీ దేశం కోసం ప్రాణం అర్పించిన నాయకురాలు ఇందిరా గాంధీ ఒక్కరేనని, ఆమె చూపిన మార్గం కాంగ్రెస్ పార్టీకి శక్తి, కార్యకర్తలకు ప్రేరణ, పేదలకు రక్షణ అన్నారు. ఇందిరమ్మ ఇచ్చిన స్ఫూర్తిని కేవలం మాటల్లో కాకుండా ఆచరణలో చూపించాలని, అందుకు కార్యకర్తలంతా సంసిద్ధులై పనిచేయాలని, ఈ దేశాన్ని బలపర్చే శక్తి కాంగ్రెస్ సిద్ధాంతాల్లోనే ఉందనీ, అని శౌరి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఏలూరి కోటేశ్వరరావు, ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్, మాజీ కౌన్సిలర్ తంగెళ్ల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ బాణోత్ ఈశ్వర్ సింగ్, పట్టణ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండి ఉస్మాన్, చుంచుపల్లి మండల కన్వీనర్ పగడ బిక్షపతి, పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఎండి ఖాజాభక్ష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి దావూద్, ఎస్సీ సెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఏలూరి రాందాస్, జిల్లా మైనార్టీ నాయకులు ఎస్కె నిస్సార్, కాంగ్రెస్ నాయకులు ఎస్కె నయూమ్, దుర్గారావు, శివకృష్ణ, లక్ష్మయ్య, పల్లావుల కృష్ణమూర్తి, రవికుమార్, యువజన కాంగ్రెస్, నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.

## మొదటి మహిళా ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలు

- ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



పెద్దపల్లి టౌన్ నవంబర్ 19 అక్షరం న్యూస్

దేశంలో పేదరిక నిర్మూలన కోసం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఎనలేని కృషి చేశారని పెద్దపల్లి ఎమ్మెల్యే ఎమ్మెల్యే చింతకుంట విజయరామణారావు పెద్దపల్లి పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద బుధవారం రోజున మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాలలేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేనని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మగా నిలిచిపోయిందని ఆమె సేవలను కొనియాడారు. ఉక్కు మహిళా ఇందిరమ్మ పేద ప్రజలకు అండగా నిలిచిందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మరో వివాదంలో నటుడు ధనుష్

### టీవీ నటి మాన్యా ఆనంద్ సంచలన వ్యాఖ్యలు

నిత్యం ఏదో ఓ వార్తలో ప్రధానంగా నిలిచే తమిళ స్టార్ హీరో ధనుష్ పై మరో కొత్త వివాదం రేగింది. ఈసారి ప్రముఖ టీవీ నటి మాన్యా ఆనంద్ చేసిన సంచలన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె వెల్లడించిన విషయాలు ఇప్పుడు తమిళ సినీ పరిశ్రమలో పెద్ద కలకలం రేపుతున్నాయి.వివరాల్లోకి వెళితే.. ధనుష్ హీరోగా చేస్తున్న ఓ సినిమాలో ముఖ్యమైన పాత్ర ఇస్తామని చెప్పి ఆయన మేనేజర్ శ్రేయాస్ తనను సంప్రదించాడని, నేను కూడా 'ఒక మంచి అవకాశం వస్తుందని నిజంగా నమ్మాను. కానీ రోజులు గడిచేకొద్దీ వాళ్లు అడిగిన మాటలు, ప్రవర్తన చూసి నేను షాక్ అయ్యానని పేర్కొంది. 'పాత్ర కోసం కొన్ని కమిట్‌మెంట్‌లు ఇవ్వాలి' అని సూచిస్తూ, ధనుష్‌తో 'అడ్జస్ట్మెంట్' చేయాలని ఒత్తిడి తెచ్చినట్లు ఆమె ఆరోపించింది. వారి అసలు ఉద్దేశం త్వరగానే తెలుసుకుని నేను జాగ్రత్త పడ్డానని కానీ పాత్ర కోసం మహిళలపై ఇలాంటి ఒత్తిడి తేవడం చాలా తప్పని మాన్యా ఇంటర్వ్యూలో తెలిపింది. ఆ విషయం నన్ను తీవ్రంగా కలచివేసిందని వివరించింది. ఇంకా మాన్యా మాట్లాడుతూ..ఇలాంటి ఒత్తిళ్లు, 'అడ్జస్ట్మెంట్' పేరుతో జరిగే అనైతిక డిమాండ్లు చిత్రపరిశ్రమలో ఇంకా కొనసాగుతున్నాయని, కొత్తగా వచ్చే నటీమణులు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు భయంతో బయట పెట్టలేరని, ఈ విషయాలు బహిరంగంగా చెప్పడానికి చాలా ధైర్యం కావాలని, తనలాంటి వారు మాట్లాడితేనే మార్పు వస్తుందని ఆమె అన్నారు. అయితే.. అమె ఈ ఘటన ఎప్పుడు జరిగింది, ఏ సినిమా విషయంలో చోటు చేసుకున్నది, ఇప్పుడే ఎందుకు బయట పెట్టిందనే విషయాలు మాత్రం చెప్పలేదు.

## వయో వృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి

- ... అదనపు(రెవిన్యూ) కలెక్టర్ డి.వేణు
- సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి
- అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో పాల్గొన్న అదనపు కలెక్టర్




పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -19 అక్షరం న్యూస్‌బీ

వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అదనపు(రెవిన్యూ)కలెక్టర్ డి.వేణు అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవంలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి కుటుంబంలోని పిల్లలు మంచి మార్గంలో నడిచేలా గైడ్ చేయడంలో వయోవృద్ధులు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. వయో వృద్ధులు తెలియజేసిన సమస్యలలో జిల్లా యంత్రాంగం పరిధిలోని సమస్యలను సంపూర్ణంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. బ్యాంకు లలో వయో వృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆర్.బి.ఐ నిబంధనలు ప్రకారం రుణాల జారీ అవకాశాలు పరిశీలిస్తామని తెలిపారు. వృద్ధులు తమ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం పనితీరు పట్ల ఏదైనా సలహాలు ఉంటే తెలియజేయాలని, వాటిని సానుకూల దృక్పథంతో తీసుకొని పాటించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. వయో వృద్ధులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని, నలుగురితో స్నేహ పూర్వకంగా ఉండాలని, వీలైనంత వరకు తమ పనులు తామే చేసుకోవాలని నవ్వుతూ ఉండాలని అదనపు కలెక్టర్ కోరారు. సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.అంతకుముందు జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ద్వారా గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల వివరాలను, వృద్ధులకు చట్టాలపై సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు వివరించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు చట్టాలలో చేయవలసిన మార్పులపై, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తమ అభిప్రాయాలను సభా దృష్టికి తీసుకొని వచ్చారు.అనంతరం వయో వృద్ధులను అదనపు కలెక్టర్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, అదనపు డి.ఆర్.డి.ఓ రవీందర్, వయోవృద్ధులు, వయో వృద్ధుల ఆశ్రమాలు నిర్వహించు నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# కామెరాన్ గ్రీన్ పై కన్నేసిన సన్ రైజర్స్ హైదరాబాద్



సన్ రైజర్స్ హైదరాబాద్.. మినీ వేలంలో పోటీకి సిద్ధమైంది. కెప్టెన్ ప్యాట్ కమిన్స్ కోరుతున్న ఆ ప్లేయర్ కోసం గట్టిగా పోటీ పడనుంది. ఐపీఎల్ ఫ్రాంచైజీలన్నీ కూడా తమ కోర్ టీంపై నమ్మకాన్ని ఉంచాయి. ముఖ్యంగా బెంచ్‌కే పరిమితమైన ప్లేయర్స్, నిలకడలేమి ఆటగాళ్లకు గుడ్ బై చెప్పేయడానికి సిద్ధమయ్యాయి. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ విషయానికొస్తే.. ట్రావిస్ హెడ్‌ను ముంబై టీంకు ట్రేడ్ చేసి.. రోహిత్ శర్మను తీసుకుంటుందని.. అలాగే హెన్రిచ్ క్లాసెన్‌ను వేలంలోకి వదిలేసి.. మళ్లీ కొనుగోలు చేస్తుందని టాక్ వినిపించింది. అయితే వీటన్నింటినీ పటాపంచలు చేస్తూ కావ్యపాప.. తన కోర్ టీంపై మళ్లీ భరోసాతో ముందుకు వెళ్తోంది. కావ్యా పాప కోర్ టీం విషయానికొస్తే.. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ కచ్చితంగా మరోసారి ఓపెనింగ్ బ్యాటర్లుగా బరిలోకి దిగనున్నారు. అలాగే మిడిలార్డర్‌లో ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్ ఉండకనే ఉన్నారు. ఆ తర్వాత నితీష్ కుమార్ రెడ్డి, అనికేట్ దిగనుండగా.. వీరికంటే ముందు మరో ఆల్‌రౌండర్- కమ్ ఫినిషర్ రోల్ కోసం ఓ ప్లేయర్‌ను వేలంలో కొనుగోలు చేయడానికి హైదరాబాద్ యాజమాన్యం ఆసక్తిగా చూస్తోంది. కెప్టెన్ ప్యాట్ కమిన్స్ కూడా అతడి కోసం కోట్లు అయినా ఖర్చు చేయాలని చెప్పాడట. అతడెవరో కాదు.. కామెరాన్ గ్రీన్. గాయం నుంచి కోలుకున్న ఈ ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్.. అటు వన్డేలు, ఇటు టీ20ల్లో దుమ్ములేపుతున్నాడు. అలాగే మరికొన్ని రోజుల్లో యాషెస్ టెస్ట్ సిరీస్ ప్రారంభం అవుతుండటంతో.. అందరి ఫోకస్ అతడిపైనే పడింది. ఇక్కడ కామెరాన్ గ్రీన్ కోసం హైదరాబాద్‌కు మినీ వేలంలో గట్టి పోటీ ఎదురయ్యేలా కనిపిస్తోంది. అటు కేకేఆర్, చెన్నై కూడా ఈ ఆల్‌రౌండర్ కోసం పోటీ పడుతున్నాయి. మరి ఎవరికి దక్కుతాడో చూడాలి.

# సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌కు దూరంగా హార్దిక్, బుమ్రా

వచ్చే ఏడాది జరగబోయే టీ20 ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్‌ను దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సెప్టెంబర్‌లో ఆసియా కప్ సమయంలో తొడ కండరాల గాయం నుంచి కోలుకుంటున్న ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, నవంబర్ 30 నుంచి సౌతాఫ్రికాతో జరిగే వన్డే ఇంటర్నేషనల్ సిరీస్‌కు దూరంగా ఉండే అవకాశం ఉంది. ప్రస్తుతం అతను కేవలం టీ20 ఫార్మాట్‌పై మాత్రమే దృష్టి పెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా కూడా వర్క్ లోడ్ తగ్గించుకునే ఉద్దేశంతో ఈ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నుంచి విశ్రాంతి తీసుకునే అవకాశం ఉంది. సెప్టెంబర్‌లో దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ టీ20 ఫైనల్‌కు ముందు హార్దిక్ పాండ్యా తొడ కండరాల గాయానికి గురయ్యాడు. ప్రస్తుతం అతను నేషనల్ క్రికెట్ అకాడమీలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తన ప్లేయింగ్‌కు తిరిగి వచ్చే ట్రైనింగ్ తీసుకుంటున్నాడు. బీసీసీఐ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. హార్దిక్ ఇప్పుడిప్పుడే గాయం నుంచి కోలుకుంటున్నందున, ఒకేసారి 50 ఓవర్ల మ్యాచ్‌లు ఆడటం రిస్క్ అవుతుంది. అందుకే టీ20 ప్రపంచ కప్ వరకు బీసీసీఐ మెడికల్ టీమ్, హార్దిక్ ఇద్దరూ కలిసి టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లపై మాత్రమే దృష్టి సారించాలని నిర్ణయించుకున్నారు. ఫాస్ట్ బౌలర్ల వర్క్‌లోడ్ నిర్వహించే ప్రణాళికలో భాగంగా, జస్‌ప్రీత్ బుమ్రాకు కూడా సౌతాఫ్రికా వన్డే సిరీస్ నుంచి విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. ఈ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు టీ20 ప్రపంచ కప్ 2026 సన్నాహకాలలో అంతగా ప్రాధాన్యత ఉండకపోవచ్చనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. కాబట్టి సౌతాఫ్రికా వన్డే సిరీస్‌కు సీనియర్ ఆటగాళ్లు దూరం కావడంతో యువ ఆటగాళ్లకు అవకాశం దక్కే అవకాశం ఉంది.

# వారణాసి నుంచి రణకుంభ పాట విడుదల

దిగ్గజ దర్శకుడు రాజమౌళి, మహేశ్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం వారణాసి. ఈ సినిమాకు కేఎల్ నారాయణ నిర్మాతగా వ్యవవహరిస్తుండగా ఎంఎం కీరవాణి సంగీత అందించబోతున్నాడు. ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుండగా.. పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా కుంభ అనే పాత్రలో కనిపించబోతున్నాడు. అయితే ఇటీవలే ఈ మూవీ గ్లోబ్ ట్రాటర్ పేరుతో ఈవెంట్‌ను జరుపుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఇందులో పాడిన పృథ్వీరాజ్‌కి సంబంధించిన 'రణ కుంభ' పాటను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. 'ప్రళయం ప్రళయం' అంటూ సాగే ఈ పాట గూస్‌బంప్స్ తెప్పించేలా ఉంది.'వారణాసి' సినిమాకు సంబంధించి ఇటీవలే రామోజీ ఫిల్మ్ సిటీలో గ్లోబ్ ట్రాటర్ అనే పేరుతో ఈవెంట్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేడుక మొదట ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో మాత్రమే స్ట్రీమింగ్ అయ్యింది. అయితే తాజాగా ఈ వేడుకకు సంబంధించిన మొత్తం వీడియోను చిత్రబృందం యూట్యూబ్ వేదికగా వదిలింది. గంట 37




నిమిషాల నిడివి కలిగిన ఈ వీడియో ప్రస్తుతం డిజిటల్ వేదికగా వైరల్‌గా మారింది. కాగా ఈ వేడుకకు సంబంధించిన వీడియోకు వీక్షకుల సంఖ్య కూడా పెరుగుతోంది.

# రెండో టెస్టులో గిల్ ఆడతాడా?

భారత్, సౌత్ ఆఫ్రికా మధ్య రెండవ టెస్ట్ నవంబర్ 22న గౌహతిలో ప్రారంభం కానుంది. అంతకు ముందు టీమిండియాకు పెద్ద ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉంది. ఈ టెస్టులో టీమ్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఆడటం దాదాపుగా కష్టమని తెలుస్తోంది. కోల్‌కతా టెస్టు సందర్భంగా అతనికి నెక్ స్ప్యాజమ్ వచ్చింది. దీని వల్ల గిల్ ఆసుపత్రిలో కూడా చేరాడు. తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ మధ్యలోనే రిటైర్డ్ హర్ట్ గా వెళ్లిపోయిన గిల్ రెండో ఇన్నింగ్స్ లో బ్యాటింగ్‌కు దిగలేదు. ఇప్పుడు గిల్ నవంబర్ 18న ఈడెన్ గార్డెన్స్ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదు. కెప్టెన్ కోలుకోవడానికి ఇంకా 5 నుండి 7 రోజులు పట్టవచ్చని తెలుస్తోంది. గిల్ కోలుకుంటున్నాడని తెలిపిన బోర్డు.. రెండో టెస్టులో ఆడటంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుత సమాచారం ప్రకారం, శుభ్‌మన్ గిల్ జట్టుతో గౌహతికి వెళ్తాడు అని బీసీసీఐ తెలిపింది. కానీ జట్టుతో పాటు గౌహతికి వెళ్లినా కూడా రెండో టెస్టులో గిల్ ఆడకపోవచ్చు. తనకు ఇప్పుడు విశ్రాంతి అవసరం. రెండో టెస్టులో గిల్ ఆడటంపై ఇంకా



నిర్ణయం తీసుకోలేదని బోర్డు పేర్కొంది. గిల్ ఆడకపోతే, రిషబ్ పంత్ రెండో టెస్టులో కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశం ఉంది. టీమ్ మేనేజ్‌మెంట్ పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకుంటుంది. అయితే భారత్ ప్లేయింగ్ %శ×%లో పెద్ద మార్పులు చేసేందుకు సిద్ధంగా ఉందని సంకేతాలు స్పష్టంగా ఉన్నాయి. యువ ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిని అధికారికంగా టెస్ట్ జట్టులోకి చేర్చుకుంది. ఈడెన్ గార్డెన్స్ టెస్టుకు ముందు నితీష్ ను రిలీజ్ చేసింది. తద్వారా అతను ఇండియా %ూా% జట్టులో భాగం అయ్యాడు. గౌహతి టెస్టులో గిల్ అందుబాటులో ఉండటం అనుమానంగా మారడంతో సెలెక్టర్లు వెంటనే నితిష్ రెడ్డిని తిరిగి పిలిపించారు.నవంబర్ 18న జట్టు ప్రత్యామ్నాయ శిక్షణా శిబిరంలో నితిష్ రెడ్డి పాల్గొన్నాడు. అతడు జట్టులో చేరడంతో భారత్ ప్లేయింగ్ ఎలెవన్ లో మార్పులు చేయడం ఖాయం. గిల్ ఆడకపోతే నితీష్ రెడ్డికి నేరుగా ప్లేయింగ్ %శ×%లో అవకాశం లభిస్తుంది. సీనియర్లు సైతం ఇదే అభిప్రాయంతో ఉన్నారు.నితీష్ రెడ్డి తన టెస్ట్ కెరీర్‌లో 9 మ్యాచ్‌లు ఆడి 386 పరుగులు చేశాడు. ఇందులో ఒక అద్భుతమైన సెంచరీ ఉంది. అది కూడా ఆస్ట్రేలియాపై చేయడం విశేషం. బౌలింగ్‌లో 8 వికెట్లు తీశాడు. 2024లో అద్భుత ప్రదర్శన చేసిన తర్వాత ఈ తెలుగు తేజం నిరంతరం భారత క్రికెట్ జట్టు సెలక్షన్ కమిటీ ఫోకస్‌లో ఉన్నాడు. గిల్ అందుబాటులో లేకపోతే కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. లేనిపక్షంలో రాహుల్ కు తాత్కాలిక కెప్టెన్సీ బాధ్యత అప్పగించే అవకాశం లేకపోలేదు.

# నంబర్ 1 స్థానం కోల్పోయిన రోహిత్ శర్మ

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మకి అంతర్జాతీయ క్రికెట్ మండలి తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో స్వల్ప షాక్ తగిలింది. కేవలం మూడు వారాల పాటు నంబర్-1 స్థానంలో కొనసాగిన రోహిత్ శర్మ, ఆ కిరీటాన్ని ఇప్పుడు కోల్పోయాడు. ఆస్ట్రేలియా పర్యటనలో హాఫ్ సెంచరీ, సెంచరీ ఇన్నింగ్స్‌ల ద్వారా నంబర్-1 స్థానానికి చేరుకున్న రోహిత్, తాజా ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి పడిపోయాడు. అయితే రోహిత్ శర్మను వెనక్కి నెట్టిన ఆ న్యూజిలాండ్ బ్యాటర్, అతడి కంటే కేవలం ఒక్క పాయింట్ మాత్రమే ముందుండటం విశేషం. ఐసీసీ తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో న్యూజిలాండ్ మిడిల్ ఆర్డర్ బ్యాటర్ డారిల్ మిచెల్ అగ్రస్థానానికి చేరుకున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన మొదటి వన్డేలో మిచెల్ సెంచరీ (119 పరుగులు, 118 బంతులు) చేయడంతో, ఈ ప్రదర్శన అతడికి ర్యాంకింగ్‌లో బాగా కలిసొచ్చింది. అంతకుముందు మూడో స్థానంలో ఉన్న మిచెల్, ప్రస్తుతం 782 రేటింగ్ పాయింట్స్ తో నంబర్-1 స్థానాన్ని దక్కించుకున్నాడు. రోహిత్ శర్మ ఇప్పుడు 781 రేటింగ్ పాయింట్స్ తో రెండో స్థానానికి పడిపోయాడు. ఆఫ్ఘనిస్తాన్ ఆటగాడు ఇబ్రహీం జద్రాన్ మూడో స్థానంలో ఉన్నాడు. డారిల్ మిచెల్ అగ్రస్థానానికి చేరుకోవడం న్యూజిలాండ్ క్రికెట్ చరిత్రలో ఒక అరుదైన రికార్డు. ఎందుకంటే సుమారు 47 సంవత్సరాల తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన ఒక బ్యాటర్ వన్డే ర్యాంకింగ్స్‌లో నంబర్-1 స్థానాన్ని




దక్కించుకోవడం ఇదే తొలిసారి. ఇంతకుముందు 1979 సంవత్సరంలో గ్లెన్ టర్నర్ నంబర్-1 వన్డే బ్యాటర్‌గా నిలిచాడు. డారిల్ మిచెల్ ఈ ఏడాది (2025) అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఈ సంవత్సరం 16 ఇన్నింగ్స్‌లలో 54.35 సగటుతో 761 రన్స్ చేశాడు. రోహిత్ శర్మ వన్డే ర్యాంకింగ్‌లో కేవలం ఒక్క పాయింట్ తేడాతో వెనుకబడటం వలన నంబర్-1 స్థానాన్ని తిరిగి దక్కించుకోవడానికి అతనికి వెంటనే ఒక చక్కటి అవకాశం ఉంది. నవంబర్ 30 నుంచి భారత్, సౌతాఫ్రికాతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో తలపడనుంది. ఈ సిరీస్‌లోని మూడు మ్యాచ్‌లలోనూ రోహిత్ శర్మ మంచి ప్రదర్శన చేస్తే, డారిల్ మిచెల్‌ను దాటి మళ్లీ అగ్రస్థానాన్ని సొంతం చేసుకోవడం ఖాయం. రోహిత్ శర్మ ప్రస్తుతం టీ20, టెస్ట్ ఫార్మాట్‌ల నుంచి రిటైర్మెంట్ తీసుకుని కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్నాడు. ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో డారిల్ మిచెల్ (782), రోహిత్ శర్మ (781) మొదటి రెండు స్థానాల్లో ఉన్నారు. ఆ తర్వాత, ఇబ్రహీం జద్రాన్ (764), శుభమాన్ గిల్ (745), విరాట్ కోహ్లీ (725) వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో కొనసాగుతున్నారు. భారత బ్యాటర్లలో శ్రేయస్ అయ్యర్ రెండు స్థానాలు మెరుగుపరుచుకుని ఎనిమిదో స్థానానికి చేరుకున్నాడు. శ్రీలంక ఆటగాడు చరిత్ అసలంక 3 స్థానాలు దిగజారి తొమ్మిదో స్థానానికి పడిపోవడం వలన బాబర్ ఆజం (ఆరో స్థానం), హ్యారీ టెక్టర్ (ఏడో స్థానం) లకు కూడా ర్యాంకుల్లో ప్రయోజనం కలిగింది.

# అండర్-19 వరల్డ్ కప్ షెడ్యూల్ విడుదల




అంతర్జాతీయ క్రికెట్ మండలి వచ్చే ఏడాది జరగబోయే అండర్-19 పురుషుల ప్రపంచ కప్ టోర్నమెంట్‌కు సంబంధించి ఒక ఆశ్చర్యకరమైన నిర్ణయం తీసుకుంది. జనవరి, ఫిబ్రవరి నెలల్లో జరగనున్న ఈ టోర్నమెంట్‌లో భారత్, పాకిస్తాన్‌ల మధ్య గ్రూప్ దశలో ఎలాంటి పోరు ఉండబోదు.

ఈ టోర్నమెంట్ షెడ్యూల్‌ను ఐసీసీ ప్రకటించగా ఇందులో రెండు దేశాలను వేర్వేరు గ్రూపుల్లో ఉంచడం గమనార్హం. సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా భారత్, పాకిస్తాన్‌ల మధ్య రాజకీయ సంబంధాలు క్షీణించాయి. దీంతో తరచూ రెండు దేశాల మ్యాచ్‌లను నిలిపివేయాలని డిమాండ్లు వినిపిస్తున్నప్పటికీ ఇటీవల జరిగిన ఐసీసీ మహిళల ప్రపంచ కప్, వచ్చే ఏడాది జరగబోయే పురుషుల టీ20 ప్రపంచ కప్‌లలో కూడా ఈ రెండు టీమ్స్ మ్యాచ్‌లకు ఐసీసీ ఆమోదం తెలిపింది. అయితే అండర్-19 స్థాయిలో మాత్రం ఐసీసీ ఈ రెండు టీమ్స్‌ను వేర్వేరు గ్రూపుల్లో ఉంచి, గ్రూప్ దశలో అవి తలపడకుండా చేసింది. గత రెండు అండర్-19 ప్రపంచ కప్‌లలో కూడా భారత్-పాక్ వేర్వేరు గ్రూపుల్లోనే ఉండటం గమనార్హం. ఐసీసీ బుధవారం (నవంబర్ 19) నాడు ఈ వరల్డ్ కప్ షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ టోర్నమెంట్ నమీబియా, జింబాబ్వే దేశాల్లో జరగనుంది. వన్డే ఫార్మాట్‌లో జరిగే ఈ ప్రపంచ కప్ జనవరి 15న మొదలై, ఫిబ్రవరి 6న ఫైనల్‌తో ముగుస్తుంది. టోర్నమెంట్‌లో మొత్తం 16 జట్లు పాల్గొంటున్నాయి, వీటిని 4-4 జట్లతో నాలుగు గ్రూపులుగా విభజించారు.

## వైద్యులు నవజాత శిశువుల్లో కనిపించే
# కంటి సంబంధిత రుగ్మతలను సకాలంలో గుర్తించాలి

- పుట్టిన ప్రతి శిశువుకు కంటి పరీక్షలు తప్పనిసరి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పిల్లల వైద్యులు, శాఖ సిబ్బంది, గైనకాలజిస్టులకు శిక్షణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/పాల్వంచ/ నవంబర్ 19/అక్షరం న్యూస్: పుట్టిన ప్రతి శిశువుకు కంటి పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. బుధవారం జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పిల్లల వైద్యులు, శాఖ సిబ్బంది, గైనకాలజిస్టులకు నవజాత శిశువుల్లో కనిపించే కంటి సంబంధిత రుగ్మతలను సకాలంలో గుర్తించడం, చికిత్స చేయడం మరియు అవసరమైతే పై ఆసుపత్రులకు రిఫర్ చేయడం వంటి అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువులకు కంటి పరీక్షలు తప్పనిసరిగా చేయాలని, కంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడం ద్వారా శిశువులను రక్షించవచ్చని తెలిపారు. జిల్లాలోని పిల్లలందరికీ 100శాతం స్క్రీనింగ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు మాట్లాడుతూ భారత దేశంలో ప్రతి సంవత్సరం సుమారు 3 మిలియన్ల శిశువులు నెలలు నిండకముందే పుడుతున్నందున, వీరి ఆరోగ్య పరీక్షలు అత్యంత ప్రాధాన్యం కలిగి ఉన్నాయని,



నవజాత శిశువుల్లో సాధారణంగా కనిపించే కామెర్లు లాంటి రుగ్మతలను సకాలంలో గుర్తించడం అవసరమని, నవజాత శిశువుల్లో వచ్చే చిన్న చిన్న సమస్యలు, కంటి రుగ్మతలను గుర్తించే విధంగా ఆశా కార్యకర్తలకు మరింత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవిబాబు (డిసి హెచ్ ఎస్), డాక్టర్ ప్రసాద్, డాక్టర్ మధువరన్, డాక్టర్ పుల్లారెడ్డి, డాక్టర్ తేజశ్రీ, డాక్టర్ స్వప్న, డాక్టర్ తేజు ప్రతాప్, డాక్టర్ రోహిత్

ఎన్ బ్లెస్స ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్.కే. హుస్సేన్ పాషా, దేవి చంద్రరావు (నవభారత కంటి వైద్య విభాగంఅడ్మినిస్ట్రేటివ్) తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోలుచేసినధాన్యాన్నివెంటనే రైస్ మిల్లులకు తరలించాలి

- తహసిల్దార్ ప్రేమ్ కుమార్



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి /నవంబర్ 19/ అక్షరంన్యూస్ :

వరి ధాన్యం కొనుగోలు కేం ద్రాలలో తూకం చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని తాసిల్దార్ ప్రే మ్ కుమార్ కొనుగోలు కేంద్రాల నిర్వహకు లను ఆదేశించారు బుధవారం ఆయన హా జీపూర్ లక్ష్మాపూర్ సోమీరేగడి తండా గ్రా మాల వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు కొనుగోలు కేంద్రాలలో రైతు లతోమాట్లాడితేమశాతం17 శాతానికి మిం చకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందు లుతలెత్తకుండా రైతుల నుంచి ధాన్యంకొ నుగోలు చేయాలని ధాన్యాన్ని వెంటనే సం బంధిత రైస్ మిల్లులకు తరలించాలని సెం టర్ల ఇన్చార్జిలకు ఆదేశించారు అలాగే ట్యా బ్ ఎంట్రీలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించారు

## ఘనంగా మాజీ ప్రధానమంత్రి ఇందిరా జయంతి ఉత్సవాలు



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి /నవంబర్ 19/ అక్షరంన్యూస్:

స్వర్గీయ ఇందిరా గాంధీ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా దేశానికిపేదప్రజలకు ప్రధానిగా ఎనలేని సే వలను అందించారని ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంక ట్రాంరెడ్డిఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అ ధ్యక్షులుకురుమసాయిబాబా ఇందిరాగాం ధీ సేవలను కొనియాడారుబుధవారం ఎల్లా రెడ్డి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ క మిటీలో ఆవరణలో భారత దేశ మాజీ ప్ర ధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూభారతదేశానికి మహి ళా ప్రధానమంత్రిగాఎన్నికై దేశానికి ఎనలేని సేవలను అందించి దేశవ్యాప్తంగా ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నా రుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి మాజీ జడ్పీటిసి గయాజుద్దీన్ కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు సంతోష్ ఎన్ ఎస్ యు ఐ మండల నాయకుడు నాగం శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి బాబాగౌడ్ సంజీవులు సాయిలు సర్దార్ తదితరులు పాల్గొన్నారు

## ఏటిసి లో చదివిన విద్యార్థులకు తప్పని సరిగా ఉపాధి అవకాశాలు

- ఇంచార్జ్ ప్రిన్సిపల్ రూప నాయక్



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 19/ అక్షరంన్యూస్ :

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో బుధవారం మధ్యాహ్నం అడ్వాన్స్ టెక్నాల జీ లో జరుగుతున్న పనులను ఏటీవోశేఖర్ తోకలిసిఇంచార్జి ప్రిన్సిపాల్ రూపా నాయక్ పరిశీలించారుఈసందర్భంగామాట్లాడుతూ ఆరుఅడ్వాన్సుడ్ కోర్సులుఅందుబాటులో ఉన్నాయని తెలిపారు172 సీట్లు అందుబా టులో ఉండగా కేవలం 124 సీట్లలోనే భర్తీ అయినట్లు తెలిపారు ఇందులో మూడు కో ర్సులురెండుసంవత్సరాలఉంటుందనిమూడు కోర్సులు ఒకే సంవత్సరంలో పూర్తి అ వుతుందని తెలిపారుఏటీసీలకు అవస ర మైన ఐదేళ్లతరువాత మారుతున్న పరిణా మాలకు అనుగుణంగా కొత్త కోర్సులు సాం కేతికత మానవ వనరుల కోసం ఒప్పందా న్ని పొడిగించుకునే అవకాశాలున్నాయని అన్నారు ఏటీసీల్లో చదువుకున్న వారికి త ప్పనిసరిగా ఉపాధి అవకాశాలు లభించేలా ఉపాధి కల్పనశాఖ చర్యలు తీసుకుంటుం దని తెలిపారు ఆయన వెంట మాస్టర్ ట్రై నర్స్ కవితహరీష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి ఉత్సవాలు



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 19/ అక్షరంన్యూస్:

స్వర్గీయ ఇందిరాగాంధీ భా రతదేశానికి మొట్టమొదటి మహిళా ప్రధాన మంత్రిగా దేశానికి పేద ప్రజలకు ఎనలేని సే వలను అందించారని ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కట్ కమిటీచైర్ పర్సన్రజిత వెంకట్రాం రెడ్డిఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు డు కురుమ సాయిబాబా పేర్కొ?

## వడ్ల కొనుగోలు కేంద్రంలో కాంటాల్లో తేడా లబోది అంటున్న రైతు



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 19(అక్షరం న్యూస్)

ఓదెల మండలం లో ఐకెపి వడ్లు కొనుగోలు కేంద్రాలలో నిర్వహకుల దొంగ కాంటాల నిర్వాకం బయటపడ్డ వైనం. నిలదీసిన రైతు సమాధానం చెప్పని నిర్వాకులు వెంటనే కాంటాలు నిలిపివేత న్యాయం చేయాలని రైతు ఆవేదన వివరాలకు వెళ్తేఓదెల మండలంలోని కనగర్తిలో రైతుల ఆందోళన. కాంటాల నిలిపివేత.లోడింగ్ నిలుపుదల.వివరాల్లోకి వెళ్దాం. ఓదెల మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన తూడి కిరణ్ ఐకెపి ద్వారా నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు సెంటర్లో తన ధాన్యాన్ని తూకం వేసే క్రమంలో తన బరువును చూసుకున్నాడు.ఇదే సెంటర్లో సొసైటీకి చెందిన కాంటాలు కూడా నడుస్తున్నాయి.అక్కడికి వెళ్లి ఆ కాంట మీద నిలుచుండడంతో ఒక కిలో 100 గ్రాముల తేడాను గమనించిన రైతు ఒక్కసారి అవక్కయ్యాడు. వెంటనే. 42 కిలోల బరువు గల ధాన్యం సంచిని ఐకెపి కి చెందిన కాంటా మీద జోకి.. తిరిగి అదే బస్తాను సొసైటీ కాంటా మీద పెట్టడంతో 43 కిలోల పైన చూపించడంతో సెంటర్ల నిర్వాకం బయటపడిందని దీనిపై సెంటర్ల నిర్వాకంపై నిలదీయడంతో అది కేవలం అది కాంట తేడా కాదని దబాయించడంతో వెంటనే రైతుఇలా కాదని 20 కిలోల బాటును తెచ్చి ఐకెపి లో తూకం వేస్తే 19 కిలోల 750 గ్రాములుగా చూపిస్తే ... సొసైటీ కాంటాలో మాత్రం 20 కిలోలు చూపించడం జరిగిందని చెప్పారు ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ దీనిపై నిలదీయడంతో సదరు కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు కిరణ్ కు నీ ధాన్యం ఎలాంటి ప్రాబ్లం లేకుండా చేస్తా మీకు ఏమైనా కావాలంటే ఇస్తా అని ఆశ చూపెట్టడం కూడా జరిగింది. అని అన్నారని దానికి నేను నన్ను ఒక్కడిని ప్రలోభ పెడితే... మిగతా రైతులందరూ మోసపోయినట్టే కదా. అంటూ ఆ కాంటాలను తన ఆధీనంలోకి తీసుకోవడం జరిగిందని రైతు తెలిపారు

లి ప్రస్తుతం కనగర్తి వడ్ల కొనుగోలు సెంటర్లో ఇదే అంశం మీద చర్చ, రగడ గొడవ నడుస్తున్నది. రైతన్నలు జర జాగ్రత్త...ఇలా తెలియకుండా జరిగే మోసాలను పసిగడితేనే బతుకుతెరువు లేదంటే నిన్ను నిండా ముంచడానికి అందరూ సిద్ధంగా ఉంటారు.రైతన్న జాగ్రత్త. జరిగే మోసాన్ని గ్రహించాలని వెంటనే దీనిపై అధికారులపై తగిన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరారు.

## ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో బీసీ కాలనీలో ఉపందుకున్న అభివృద్ధి పనులు

- దగ్గరుండి మరీ పర్యవేక్షిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు విద్యాసాగర్



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి /నవంబర్ 19/ అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ 2వ వార్డ్ బీసీ కాలనీలో ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న సి స రోడ్ పనులుబుధవారం ప్రా రంభమయ్యాయి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవపట్టుదలతో మం జూరైన నిధుల ఆధారంగా పనులు ప్రారం భం కావడంతో కాలనీ వాసుల్లో సంతోష వాతావరణం నెలకొంది ఈ సందర్భంగా 2 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంచి ర్యాల విద్యాసాగర్ మాట్లాడుతూ వార్డు ప్రజల సమస్యలను ఎమ్మెల్యే మదన్మోహన్ దృష్టికి తీసుకెళ్లి నిరంతరం కృషి చేశామని దానికి ఫలితమే నేడు పనులు ప్రారంభమ య్యాయని అన్నారు రోడ్డుపనులు ప్రారం భం కావడంతో స్థానిక ప్రజలు స్థానిక ఎమ్మె ల్యే మదన్ మోహన్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకుడు విద్యాసాగర్కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు

## షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 19(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని పోత్కపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణంలో 35 మంది లబ్ధిదారులకు దాదాపు 35.04.060 లక్షల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందించారు ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ ది రాజ్ కుమార్ సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి తోపాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ కార్యకర్తలు మహిళలు లబ్ధిదారులు పాల్గొన్నారు

# రాజ్ మొహమ్మద్ జాన్ బీ స్వచ్ఛంద సేవ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

- మనకున్న దాంట్లో పేదలకు దానం, సేవ గుణం అలవర్చుకోవాలి ప్రాజెక్ట్ ప్లానింగ్ డైరెక్టర్ : కొప్పుల వెంకటేశ్వర్లు
- హెల్త్ క్యాంప్ కు సహకరించిన వైద్యులకు సిబ్బందికి పేరు పేరునా కృతజ్ఞతలు : ఎం.డి. రజాక్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి/ నవంబర్ 19 /అక్షరం న్యూస్:

మనకున్న దాంట్లో పేదలకు దానం చేసే సేవ గుణం అలవర్చుకోవాలి సింగరేణి సంస్థ ప్రాజెక్ట్ ప్లానింగ్ డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం చుంచుపల్లి మండలంలోని బాబు క్యాంప్ నెహ్రూ బొమ్మ సెంటర్ లో రాజ్ మహమ్మద్ జాన్ బి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఖమ్మం శరత్ మాక్సివిజన్ మరియు హైదరాబాద్ యశోదహాస్పిటల్ వైద్యులు సిబ్బంది పాల్గొని పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్నీ సింగరేణి సంస్థ ప్రాజెక్ట్ ప్లానింగ్ డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, వారి చేతుల మీదుగా ఉచిత కంటి పరీక్షలు, మరియు మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభించడమైనది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ప్లానింగ్ డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజ్ మహమ్మద్ జాన్ బి సేవా సంస్థ ఎన్నో మంచి కార్యక్రమాలు చేసి, మనకున్న దాంట్లో పేదలకు దానం చేసి సేవ గుణం అలవర్చుకున్న రజాక్ అండ్ బ్రదర్స్ కుటుంబ సభ్యులను అభినందించారు. రజాక్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రాజ్ మహమ్మద్ జాన్ బి సేవా సంస్థ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తోందని ,బాబు క్యాంప్ నెహ్రూ బొమ్మ నందు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందనీ, ఈ శిబిరంలో చుట్టుపక్కల మండలాల, గ్రామాల, నుండి ప్రజలు వచ్చి పరీక్షలు చేయించుకోవడం జరిగిందనీ, రాజ్ మహమ్మద్ జాన్ బి సేవా సంస్థ ఏర్పాటు చేసిన ఉచిత కంటి శిబిరానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో సేవా సంస్థ చైర్మన్ పాషా జునైద్, ఫాతిమా రజాక్, ఐఎన్టియుసి నాయకులు ఎస్కే గౌస్, దుర్గారాశి వెంకన్న, పోచం శ్రీనివాస మల్లారపు కొమరయ్య,కే నట్రాజ్, సీతారామరాజు,జల్లి కిరణ్,దాసి రవీందర్, కుంచ సత్యనారాయణ, రవీందర్, నాగరాజు, డి .శ్రీనివాస్, పాషా, రాము, రామకృష్ణ , శరత్ కంటి, యశోద హాస్పిటల్స్ హైదరాబాద్ సిబ్బంది స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు పంట తో అధిక లాభాలు పొందవచ్చు

- ఎమ్మెల్యే

ఓదెల పెద్దపల్లి నవంబర్ 19(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోనిపోత్కపల్లిజిప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ సహకార సంఘం జిల్లా అధికారి శ్రీ మాల హాజరయ్యారు ఈ సందర్భంగా అగ్రికల్చర్ అధికారులు మాట్లాడుతూ ఆయిల్ సాగు తో రైతులకు అధిక లాభం వస్తుందని రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై మక్కువ చూపాలని దానికి పూర్తి సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని ఐదు ఎకరాలు ఉన్న రైతుకు. 90 శాతం సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుందని అదే తక్కువ భూమి ఉంటే 80% సబ్సిడీ ఇస్తుందని అన్నారు ఈ పంట మొదటి దశ నుండి. పంట చేతికి వచ్చే సమయం దాకా ప్రభుత్వం సంవత్సరానికి 5000 రూపాయలు ఎకరానికి రైతుకు అందజేస్తుందని అదేవిధంగా అందులో అంతర్ పంట సాగు చేసుకోవచ్చని సూచించారు



అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ

రైతులు వరి సాగు చేసేటప్పుడు చాలా జాగ్రత్త వహించాలని అత్యధికంగా యూరియా వాడడం వల్ల భూములన్ని చౌడు భూములుగా తయారై పంట రాలేని పరిస్థితి ఏర్పడుతుందని ఇది రైతులు గమనించాలని అన్నారు అదేవిధంగా కోసిన వరి కొయ్యకాలను కాల్చడం వల్ల వరి పంటకు మెయిల్ చేసే అనేక సూక్ష్మజీవులు చనిపోతాయని దానివల్ల మొక్కకు పోషకాహారాలు అందించే పరిస్థితి పోతుందని రైతన్న దీని పూర్తిగా గమనించాలని అన్నారు ఎకరానికి రెండు బస్తాలు మాత్రమే యూరియా వాడాలని అంతకన్నా ఎక్కువ వాడితే అది భూమి మొత్తం సౌడ్ భూమి అయ్యే అవకాశం ఉందని అన్నారు అదేవిధంగా ప్రతి రైతు నాటు వేసేటప్పుడు అర బస్తా పోటాస్ గనుక వాడితే పురుగు లార్వను వరి పై లార్వా. వదలదని ఎవరైతే ఈ యూరియా ఎక్కువ వాడతారో ఆ పైరుపై విపరీతమైన లార్వా గుడ్లు వదులుతుందని దానివల్ల విపరీతమైనటువంటి చీడపీడల బారిన పడి దిగుబడి తగ్గుతుందని అన్నారు అదేవిధంగా ఆలోచించవలసిన విషయం ఏమిటంటే ప్రతి రైతు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని దానివల్ల అనేక లాభాలు జరుగుతాయని ఫైల్ ఫామ్ పంటల వల్ల చీడపీడల బాధ ఉండదని తుఫాను వచ్చిన ఎలాంటి ఇబ్బంది ఉండదని వరదలు వచ్చిన ఎలాంటి ఇబ్బంది ఉండదని సమయానికి యూరియా మందు బస్తాలు దొరకకపోయినా ఎలాంటి ఇబ్బంది ఉండదని ఇవన్నీటిని దృష్టిలో పెట్టుకొని రైతులంతా ఆయిల్ ఫామ్ పంట వేసేందుకు రైతులు ముందుకు రావాలని కోరారు అదే విధంగా మనకు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మన పక్క మండలంలోని పెట్టడం కూడా జరిగిందని అది 40% పనులు పూర్తయి ఇంకొక 60 శాతం మూడు నాలుగు నెలలనే పూర్తి కావడం జరుగుతుందని రైతులకు మార్కెట్ చేయడానికి కూడా ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ

ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాల జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందనిరైతుల అభివృద్ధికి సహకార సంఘాలు అసలైన లక్ష్యం అని పండిత్ జవహర్లాల్ నెహ్రూ సన్న చిన్న చిన్న కారు రైతుల కోసం సహకార సంఘాలు ఏర్పాటు చేసి సబ్సిడీ ద్వారా విత్తనాలు వ్యవసాయ పనిముట్లు అందించి రైతుల ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేశారన్నారు అదేవిధంగా రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేస్తే తక్కువ ఖర్చు ఎక్కువ లాభం పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఆయిల్ ఫామ్ మొక్కలను ఉచితంగా అందిస్తుందని 90 శాతం సబ్సిడీపై డిప్ ఇరిగేషన్ ఇస్తుందని పేర్కొన్నారు అదేవిధంగా చీడపీడల బెడద ఉండదని తుఫాను లాంటి వాటి సైతం తట్టుకుంటుందని మొదట మూడు సంవత్సరాలు అంతర్ పంటలు వేసుకోవచ్చు అని సూచించారు రైతులు వారితోపాటు ఆరుతాడి పంటలు ప్రాధాన్యతను ఇవ్వాలని అంతర్ పంట ద్వారా అధిక లాభాలు అర్జించవచ్చని పేర్కొన్నారు నిత్యం వరి వేయడం ద్వారా భూమిలో ఉన్న సారవంతం పూర్తిగా పోయి భూములు సౌండ్ భూములుగా మారుతున్నాయని సేంద్రియ ఎరువుల ద్వారా భూములు సారవంతం మారే అవకాశం ఉన్నాయని అధిక యూరియా వాడడం ద్వారా దిగుబడులు సైతం తగ్గుతాయని పేర్కొన్నారు కావున ప్రతి రైతు ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక లాభాలు పొందాలని ఎమ్మెల్యే సూచించారు

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, సహకార సంఘం జిల్లా అధికారి శ్రీ మాల , తహసిల్దార్ దిరాజ్ కుమార్ సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ అధికారి కేశవ్ కళానికర్ ఓదెల ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య. సింగిల్ విండో ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి సదయ్య డైరెక్టర్లు గుగులోతు పర్శినాయక్ మద్దెల కమల నరసయ్య బొంగోని శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ బోడ కుంటి చిన్నస్వామి రెడ్డి రజనీకాంత్ పిట్టల రవికుమార్ అంబాల కొమురయ్య పడాల రాజు కోపరేటివ్ బ్యాంక్ సీఈఓ అంజిరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండలాల వ్యవసాయ అధికారులు, రైతులు మరియు సింగిల్ విండో, మార్కెట్, ఓదెల ఆలయ కమిటీ డైరెక్టర్లు మరియు మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు పలు గ్రామాల ప్రజలు తదితరులు ఉన్నారు.





## మాజీ ప్రధాని ఇందిరాగాంధీ108 జన్మదిన వేడుకలు

- వేడుకలను ఘనంగా నిర్వహించిన వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ అయూబ్.



వరంగల్ జిల్లా / వరంగల్ / నవంబర్ 19 / అక్షరం న్యూస్ –:

మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ 108 జన్మదినాన్ని పురస్కరించుకొని వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని దేశాయిపేట గ్రామంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ మైనారిటీ నాయకులు మొహమ్మద్ అయూబ్. శ్రీమతి ఇందిరాగాంధీ జన్మదిన సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగినది. భారతదేశం లో అనగారిన వర్గాలకు అండగా నిలిచిన మహనీయురాలు భారతదేశంను అన్ని దేశాలలో అగ్ర భాగనా నిలిపిన రాజకీయ దక్షితురాలు శ్రీమతి ఇందిరాగాంధీ అని కార్యక్రమ ముఖ్యఅతిథిగా విచ్చేసిన అయూబ్ కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి ఇందిరా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణలోని ఆడపడుచులందరికీ కోటి చీరలు పంచాలని చెప్పి నిర్ణయించుకోవడం శుభపరిణామము. మొదటి విడుదల పల్లె ప్రాంతంలోని మహిళా సోదరీమణులకు. మలివిడతగా పట్టణ ప్రాంత మహిళా సోదరీమణులకు కోటి చీరలు పంచాలి అని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న ధర్మీల రాష్ట్ర ముఖ్యమంత్రి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, ఉత్తంకుమార్ రెడ్డి కి మరియు రాష్ట్ర మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆనాడు స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ వారి కుమారుడు రాజీవ్ గాంధీ వారి మనవడు రాహుల్ గాంధీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై అహర్నిశలు కృషి చేయడం బలహీన వర్గాల ఇండ్లలో వెలుగు కాంతిరేఖలను నింపడం కాంగ్రెస్ పార్టీ యొక్క ముఖ్య ఉద్దేశం అని రానున్న రోజుల్లో బడుగు బలహీన వర్గాల కోసం బృహత్తరమైన కార్యక్రమాలు ఎన్నో తీసుకొని ప్రజల కోసం మమేకమై ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేస్తారని చెప్పి ఆశిస్తూ ఇందిరాగాంధీ ఆశయాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్త అనుసరించాల్సిన అవసరం ఉందని మొహమ్మద్ అయూబ్ పిలుపునియ్యడం జరిగినది . ఈ కార్యక్రమాన్ని డివిజన్ అధ్యక్షులు బొట్ల ప్రసాద్ ఆధ్వర్యంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జన్ను ప్రసన్న గిన్నారం రాజు , చెన్ను ఆదామ్ సుధాకర్ ప్రమీల శ్రీనివాస్ రాజశేఖర్ నూతన్ బాబు బొట్ల నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో పన్నులు చెల్లించి మునిసిపల్ అభివృద్ధికి సహకరించాలి

- మునిసిపల్ కమిషనర్ మహేష్ కుమార్
- ఒక్కరోజులోనే రూ31,700 పన్నుల వసూలు



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 19/ అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రం లో పన్నుల వసూళ్లను వేగవంతం చేయా లని మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమా ర్ సూచించిన నేపథ్యంలో బుధవారం ము న్సిపల్ సిబ్బంది ప్రత్యేక ఇంటి పన్ను వసూ ళ్ల కార్యక్రమం నిర్వహించారు మేనేజర్ వా సంతి పర్యవేక్షణలో జరిగిన ప్రత్యేక డ్రైవ్ లో మొత్తం రూ.31,700 వసూలు అయిన ట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు పట్ట ణ అభివృద్ధిమౌలిక సదుపాయాల విస్తర ణప్రజా సేవల మెరుగుదలకు ఇంటి పన్ను ఎంతో కీలకమని అధికారులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు ఆర్.రాజు రుడావత్ నరేష్ పిసాయిలుబిబాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత తొలి మహిళ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 19/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో భారత దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షుడు రాచపల్లి రాజకుమార్ మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధాని, ధైర్య సాహసాలకు, భారతీయ మహిళా శక్తికి ప్రతీక, ఉక్కు మహిళ, జమిందారీ వ్యవస్థ రద్దు, బ్యాంకుల జాతీయకరణ, హరిత విప్లవం, భూ సంస్కరణలు, అణుశక్తి అభివృద్ధి, మహిళా సాధికారిత లాంటి ఇందిరాగాంధీ కీలక సంస్కరణలు దేశ అభివృద్ధికి నిదర్శనం దేశం కోసం తన ప్రాణాలను లెక్కచేయకుండా దేశానికి ప్రాణాలను అర్పించినటువంటి ఇందిరా గాంధీ పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినటువంటి తొలి మహిళ ఇందిరాగాంధీ కి ఘన నివాళులు అర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి, జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు పూదారి రేణుక శివకుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిని రవి, జమ్మికుంట మండల ప్రెసిడెంట్ వీరమని పరుశురాం, ఎండి సలీం, పాతకాల ప్రవీణ్, పాతకాల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకుల పాఠశాలను సందర్శిం చిన ఆర్ఎల్ సీ అబ్దుల్ బషీర్



కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/ నవంబర్19/ అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రం లిం గంపేట్ మండల కేంద్రంలోని తెలంగాణ మై నారిటీ బాలుర గురుకుల పాఠశాలను బు ధవారంఉమ్మడినిజామాబాద్ జిల్లాసమ న్వయ అధికారిఆర్ఎల్సీఅబ్దుల్ బషీర్ సం దర్శించారు ఈ సందర్భంగా ఆయన విద్యా ర్థులను కలిసి వారికి అందుతున్న వసతు లు విద్యాసంబంధ విషయాలపైఅడిగితెలు సుకున్నారు విద్యార్థులుత్వరలో జరుగబో యేబోర్డు పరీక్షలకు సరైన ప్ర ణాళికలతో స న్నద్ధం కావాలని సూచించారు అనంతరం ఉపాధ్యాయ బృందంతో ప్రత్యేక సమావే శాన్నిఏర్పాటుచేసి విద్యార్థుల విద్యా భివృ ద్ధికి కృషి చేయాలనిసూచించారుపాఠ శాల లోనివసతులురికార్డ్సులను పరిశీలించితన సంతృప్తిని వ్యక్తంచేశారు అనంతరం విద్యా ర్థులతో కలిసి మధ్యాహ్నభోజనంలో పాల్గొ న్నారు గత 5 సంవత్సరాలుగా మైనారిటీ గురుకుల పాఠశాలకు విశేష కృషి చేస్తున్న ప్రిన్సిపల్ పివెంకట రాములు ను ఆయన ప్రత్యేకంగాఅభినందించారుఈ కార్యక్రమం లో అధ్యాపక బృందం అధ్యాపకేతర బృం దం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

- డబ్ల్యూజేఐ నూతన కార్యవర్గాన్నిసన్మానించిన కేంద్రమంత్రి బండి సంజయ్



కరీంనగర్/చిగురుమామిడి/ నవంబర్,19(అక్షరం న్యూస్)

సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లడంలో జర్నలిస్టుల నిరంతర శ్రమ ప్రశంస నీయమైనదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.ఇటీవలే ఎన్నికైన బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా కరీంనగర్ జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని ఆయన అభినందించారు. కార్యవర్గ సభ్యులందరినీ శాలువాలతో సత్కరించారు.డబ్ల్యూజేఐ జిల్లా అధ్యక్షుడు దారం జగన్నాథరెడ్డి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సభ్యులు బుధవారం కేంద్ర మంత్రిని ఆయన నివాస గృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభమైన మీడియా నిజాలను నిర్భయంగా వెలికి తీయాలని, పూర్తి స్వతంత్రతతో పనిచేయాలని అన్నారు. జర్నలిస్టులు సమాజంలో నెలకొన్న సమస్యలను వెలికి తీసి సమాజాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని కేంద్రమంత్రికి డబ్ల్యూజెఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి సత్యనారాయణ పరిచయం చేశారు.అధ్యక్షుడు దారం జగన్నాథరెడ్డి, ఉపాధ్యక్షులుగా మొగురం రమేష్,నర్సరీ కేదారి,ప్రధాన కార్యదర్శి గుడాల శ్రీనివాస్ , మహిళ కార్యదర్శి లావణ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శులు రవీందర్, జి రమేష్, సంయుక్త కార్యదర్శి బూర్ల వెంకటేష్, కోశాధికారి చిటుమల్ల మహేందర్ కార్యవర్గ సభ్యులు జి రామకృష్ణ, కంది శ్రీనివాసరెడ్డి, పి సంతోష్ గౌడ్,జాలి నరేష్, కస్తూరి ప్రభాకర్, గంగం రాజు,కే రవీంద్ర చారి,సిహెచ్ వెంకటేష్, కే కుమార్, గుడికందుల దాసు తదితరులను కేంద్రమంత్రి ఘనంగా సన్మానించారు.

## స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

- హుజురాబాద్ బీసీ జేఏసీ డిమాండ్



కరీంనగర్/హుజురాబాద్/నవంబర్ 19/అక్షరం న్యూస్:

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన క్రమంలో భాగంగా హుజూరాబాద్ పట్టణంలోని బిఎస్ఆర్ గార్డెన్స్ లో బీసీ జేఏసీ నాయకులు చందుపట్ల జనార్ధన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి కన్వీనర్ గా సందేల వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ జేఏసీ అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము తాను ఇచ్చిన మాటను నీటి మూటగా మార్చి బీసీలకు పాత రిజర్వేషన్ పద్ధతిని స్థానిక సంస్థల ఎన్నికలలో అమలు చేస్తామని ఇటీవల రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కామారెడ్డిలో డిక్లేర్ చేసిన విధంగా బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ చట్ట ప్రకారము అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని



ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ సాధించుకునే అంతవరకు అంతం కాదు ఇది ఆరంభం అనే మాదిరిగా తమ పోరాటాన్ని రోజురోజుకు ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిధంగా బీసీల రాష్ట్ర నాయకత్వం బీసీల రిజర్వేషన్ మద్దతుగా రాష్ట్రమంతటా పర్యటించి బీసీల అందరిని చైతన్య పరచాలని కోరారు.ఈ యొక్క సమావేశంలో

బీసీ జేఏసీ నాయకులు బి సి ఆజాది ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలకమారి శ్రీనివాస్, బిసి ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, ఆకుల సదానందం ఉప్పు శ్రీనివాస్ ఇప్పలపల్లి చంద్రశేఖర్, ఎర్ర బొజ్జ నారాయణ.తడికమల శేఖర్,

కట్కూరి రాజేందర్.

అఖిలపక్షాల మరియు ప్రజా సంఘాల నాయకులు:

తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బండారి సదానందం, తాళ్లపల్లి రమేష్ గౌడ్, ఎనగందుల వెంకటేశ్వర్లు, తొగరు బిక్షపతి, సొల్లు బాబు, మాడుగుల ఓదెలు చల్లూరి రఘు చారి , దేవునూరి రవీందర్, రామ్ సారయ్య చిట్యాల భాను తాటిపాముల కనకయ్య, బొంగోని వెంకటయ్య చీకట్ల సమ్మయ్య , దొంత హరికిషన్, గాజర్ల బుచ్చిరాజం, ఓడ్నాల ప్రభాకర్, కే రామచంద్రం, గోస్కుల నాగమణి మధుకర్, జూపాక శివమణి గరవేణి శ్రీకాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



ఓదెల/పెద్దపల్లి నవంబర్ 19(అక్షరం న్యూస్)

ఓదెల మండలం కోలనూరు రైల్వే గేటు వద్ద. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు. స్వర్గీయ ఇందిరాగాంధీ ఫోటోకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం జిల్లా మాజీ మార్కెట్ చైర్మన్ యాదవ్ మాట్లాడుతూ ఆనాడు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి రైతులకు అనేక చట్టాలు తీసుకువచ్చి రైతుల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప వ్యక్తి ఇందిరా గాంధీ స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు నాయకత్వంలో ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి చెందాలని కోరుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొంగుని రాజయ్య గౌడ్ ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానండైరెక్టర్ జంగం కొమురయ్య యాదవ్ గాజుల శివశంకర్ జంగా తిరుపతి రెడ్డి కారక మోహన్ రెడ్డి వీర శంకరయ్య బండారి చంద్రయ్య ఒంటెల మోహన్ రెడ్డి రమణ రెడ్డి బైరి సంతు గాజుల వెంకటేష్ గుడి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబరు 19: మండలంలోని కోమల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు బుధవారంస్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి అత్యుత్తమ ప్రతిభకనబర్చి అందరి మన్ననలను పొందారు. జిల్లా విద్యాశాఖాధికారిగా దుర్గభవాని, ప్రధానోపాధ్యాయుడిగా వర్ష. ఉపాధ్యాయ లుగా ధరణి, చందన, జయలక్ష్మి, రక్షిత, ధనుశ్రీ, రోహిత, రూధిర, దీపిక, సందీప్, కార్తీక్, వశీకరణ్ వ్యవహరించారు. కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.నర్సింహులు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సత్యప్రకాష్, సురేష్, వేణుమాధవ్, స్వప్న, సుస్మిత, సుధారాణి, తబసుమ్, ఆలం, రమ తదితరులు పాల్గొన్నారు.

## ఐ బొమ్మ రవికి పోలీస్ కస్టడీ

### ఐదురోజుల కస్టడీకి కోర్టు అనుమతి

హైదరాబాద్,నవంబర్ 19 జనజాగృతి న్యూస్

పైరసీ సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవి అరెస్టైన తరవాత పోలీసులు కస్టడీ కోరారు. ఈ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాన నిందితుడు రవి కస్టడీకి అనుమతిస్తూ హైదరాబాద్ నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఐదు రోజుల కస్టడీకి అనుమతిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రేపటి నుంచి ఐబొమ్మ రవిని కస్టడీలోకి తీసుకుని పోలీసులు ప్రశ్నించనున్నారు. పైరసీ మాఫియాకు సంబంధించిన వివరాలు రాబట్టే పనిలో పోలీసులుఉన్నారు.వారం రోజుల పాటు ఇమంది రవిని కస్టడీకి ఇవ్వాలని నాంపల్లి కోర్టులో సైబర్ క్రైమ్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న జడ్జి.. రవిని ఐదు రోజుల పాటు పోలీసు కస్టడీకి అనుమతించారు. కస్టడీ విచారణలో మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ కేసుపై ఈడీ దృష్టి సారించింది.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు రఘునాథపల్లి హైస్కూల్ విద్యార్థి ఎంపిక



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబరు 19:

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు రఘునాథపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన కె.జస్వంత్ అనే విద్యార్థి ఎంపికయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపేందర్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిర్వహించిన అండర్-14 ఇయర్స్ వాలీబాల్ స్టేట్ మీట్ సెల క్షన్లో జస్వంత్ అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో జస్వంత్ పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయిన జస్వంత్ ను పీడీ నీలం కుమార్, పిఇటీ అంజనేయులు, ఉపాధ్యాయులు బాల్నే నాగభూషణం తదితరులు అభినందించారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



ఓదెల పెద్దపల్లి నవంబర్ 19(అక్షరం న్యూస్)

ఓదెల పరిషత్ ఉన్నత పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు స్వయం పరిపాలనలో ప్రధానోపాధ్యాయులుగా ఎం తరుణ్, డీఈఓ గా బి శ్రావణి మరియు వివిధ సబ్జెక్టులలో ఉపాధ్యాయులుగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి పద్మ మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను, పోటీ తత్వాన్ని, వివిధ అధికారుల గురించిన బాధ్యత అవగాహన కలుగుతుందని తెలిపారు. ఏదైనా ఒక విషయం నేర్చుకోవాలంటే ఉపాధ్యాయుని యొక్క అవసరాన్ని తెలుసుకుంటారు. భావి భారతావానికి ఉపాధ్యాయులే రూపకర్తలు అని అవగాహన చెందుతారు అనంతరం విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతి ప్రధానం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) , నవంబరు 19:
మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను మండల కేంద్రంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ వి గ్రహనికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారు జోడు రాంబాబుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మారుజోడు రాంబాబు మాట్లాడుతూ గ రీబి హటావో కార్యక్రమం ద్వారా పేదలందరికీ ఉచితంగా ఇల్లు నిర్మించి అందించిన ఘనత ఆమెకు దక్కుతుందన్నారు, రాజభరణాలను రద్దుచేసి బ్యాంకులన్నింటినీ జాతీయం చేసి, ఎన్నో సంస్కరణలను చేపట్టారన్నారు కార్యక్రమంలో మేకల నరేందర్, నామాల బుచ్చయ్య, మహ్మద్ ఇబ్రహీం పాష, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహ్మద్ బాషుమియా, తోటకూరి రమేష్, పర్శ సిద్ధేశ్, నాయకులు యాద రాములు, వెంకట రెడ్డి, కావటి భాస్కర్, పేర్నె రవి, కడారి నగేష్, జేరిపోతులు మహేందర్. పర్వత యాదగిరి, ముగ్గు జాలయ్య ,బిర్రు అంజయ్య, కల్పగూరి శ్రీను. అశోకు తదితరులు పాల్గొన్నరు

## రాష్టస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన కల్వల విద్యార్థులు



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 19/అక్షరం న్యూస్ :-
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల విద్యార్థులు నెట్ బాల్ రాష్ట్ర స్థాయికి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్,ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల9న నెల్లికుదురు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి జిల్లా నెట్ బాల్ అండర్ 17 విభాగంలో ఎంపికలు జరిగిన సందర్భంగా.గుగులోతు నితీష్ , బానోత్ అనిత,వీరు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. కాగా వీరు ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు నలగొండ జిల్లా అనుమల మండలంలోని టైం స్కూల్ జరిగే రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీలో పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఏకాంబరం,బి సత్యనారాయణ, టీ సదానందం, వి. నాగేందర్, ఎం. యకంబ్రం, ఆర్. బిక్షపతి, రాజేంద్ర చారి, కే. రాములు, ఎం. శ్రీనివాస్, బాల్ షవరెడ్డి,ఎండీ. జుబేర్ అలీ, కే. పార్వతి, వి. రాము, నాగరాజు, లింగయ్య, ఉదయ్, సునీల్ , రాధా తదితరులు అభినందించారు.

## రంగారెడ్డి జిల్లా, షాద్నగర్ లో జరిగిన కుల దురంకార నిందితులను కఠినంగా శిక్షించాలి

- సోమారపు ఎల్లయ్య, కేవీపీఎస్ మండల కార్యదర్శి.



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 19/అక్షరం న్యూస్ :-కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో షాద్ నగర్ లో జరిగిన కుల దురహంకార హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని నిరసన వ్యక్తం చేయడమైనది.నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్,కేసముద్రం మండల కార్యదర్శి సోమవారపు ఎల్లయ్య మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా షాద్నగర్ ఫారక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామంలో దళితుడైన నర్రా రాజశేఖర్ తమ్ముడు అదే గ్రామానికి చెందిన వేరే అమ్మాయితో కులాంతర వివాహం చేసుకున్నందుకు రాజశేఖర్ రే కులాంతర వివాహం జరిపించిండని కక్షతో అమ్మాయి కుటుంబీకులు నర్ర రాజశేఖర్ ను పెట్రోల్ పోసి అతి కిరాతకంగా చంపిన వారిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు.ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో 142 కుల దురంకార హత్యలు జరిగిన వని అన్నారు.కానీ ప్రభుత్వాలు దళితులపై చిన్న చూపు చూస్తూ కేసులు నీరు గార్చే విధంగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజశేఖర్ కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో గోడిషాల వెంకన్న జల్లే జయరాజు ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వల్లందస్ నాగరాజు డి.ఎస్.పి మండల ఉపాధ్యక్షులు వల్లందాస్ సతీష్ పానుగంటి సందీప్ ముద్రకోల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

### సమగ్ర కుటుంబ సర్వే చేసి సంవత్సరం గడిచినా,

# సర్వే చేసిన ఉపాధ్యాయులకు ఇంకా అందని గౌరవ వేతనం

- తెలంగాణ పోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్
- గత సంవత్సరం నవంబర్ లో సర్వే కార్యక్రమం
- కొన్ని జిల్లాల్లో కొన్ని మండలాలకే ఇచ్చి,రాష్టమంతా ఇచ్చినట్లుగా అసెంబ్లీలో ప్రకటించిన ముఖ్యమంత్రి
- ప్రభుత్వం తీరు పట్ల విస్మయం, అసహనం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు
- ఇకనైనా తక్షణమే చెల్లించేలా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్.



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 19/అక్షరం న్యూస్ :-తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ,కుల గణన పూర్తి అయ్యి సంవత్సరం గడిచినా సర్వే నిర్వహించిన ఉపాధ్యాయులకు మాత్రం గౌరవ వేతనం ఇంకా చెల్లించక పోవడం బాధాకరమని,ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే గౌరవ వేతనం చెల్లించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ టి పి టి ఎఫ్ కేసముద్రం మండల అధ్యక్షులు గుండు సురేందర్ ఆధ్వర్యంలో కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో, ప్రధాన కార్యదర్శి నరసింహా రాజు నేతృత్వంలో యుపిఎస్ అర్పణపల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జి ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ
గత సంవత్సరం నవంబర్ నెలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సమగ్ర కుటుంబ మరియు కుల గణన జరిపిందని,సంవత్సరం పూర్తయినా ఇంతవరకు సర్వే చేసిన ఉపాధ్యాయులకు మాత్రం ప్రభుత్వం గౌరవ వేతనం ఇంకా చెల్లించకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హనుమకొండ జిల్లాలో ధర్మసాగర్, వరంగల్ లో ఖిలా వరంగల్, జనగాంలో తరిగొప్పుల, సిద్దిపేట, యాదాద్రి, పెద్దపెల్లి జిల్లాలో కొన్ని మండలాలు, మేడ్చల్ మల్కాజ్ గిరిలో ఇలా కొన్ని జిల్లాలలో కొన్ని మండలాలకు మాత్రమే చెల్లించినప్పటికీ మన జిల్లాతో యుక్తంగా ఇంకా చాలా జిల్లాల్లో పెండింగ్ లోనే ఉందని వివరించారు. ఇలా కొంతవరకు మాత్రమే చెల్లించి,అందరికి చెల్లించినట్లుగా స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో అర్థం కావట్లేదని అన్నారు. ఇది ప్రభుత్వ వ్యూహం లో భాగమేనా.. ? అని ఆయన ప్రశ్నించారు. ఈ విషయమై టి పి టి ఎఫ్ ఆధ్వర్యంలో మండల,జిల్లా స్థాయిలో అనేకమార్లు విజ్ఞాపనలు కూడా ఇచ్చామని, అయినా ప్రభుత్వం స్పందన లేదని, అసలు ప్రభుత్వానికి ఇచ్చే ఉద్దేశం ఉందా లేదా???అనేది కూడా స్పష్టం చేయాలని అన్నారు. సర్వే పూర్తిచేసే క్రమంలో ఉపాధ్యాయులపై ఎనలేని ఒత్తిడి తెచ్చి మానసిక వేదనకు గురిచేసిన అధికారులు గౌరవ వేతనం చెల్లించడంలో ఎందుకు బాధ్యతగా వ్యవహరిస్తలేరో అర్థం కావటం లేదని అన్నారు. ప్రభుత్వం, అధికారుల ఈ తీరు పట్ల ఉపాధ్యాయులంతా అసహనం, విస్మయం వ్యక్తం చేస్తున్నారనే విషయం గమనించాలని కోరారు.ఇంకా తాత్సారం చేయకుండా అధికారులు, ప్రభుత్వం సత్వరమే స్పందించి తగిన చర్యలు తీసుకొని గౌరవ వేతనం అందించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వీసం నర్సయ్య, ఊటుకూరి ప్రణయ్ కుమార్, ఉపాధ్యాయులు అప్పాల నాగరాజు, వెలమాల భాస్కర్, ఎం. నరసింహ స్వామి, బి.సురేష్ కుమార్, ఏ. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగట్టు రాజు కుటుంబానికి అండగా నిలిచిన నిమ్మరాజుల రవి

- పీకే రామయ్య కాలనీకి చెందిన కొత్తగట్టు రాజు కుటుంబానికి రూ. 12,200 ఆర్థిక సహాయం



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
పీకే రామయ్య కాలనీకి చెందిన కొత్తగట్టు రాజు ఇటీవల మరణించడంతో, ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఈ విషయాన్ని గమనించిన స్థానిక న్యూస్ రిపోర్టర్ నిమ్మరాజుల రవి, ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలవాలని తోటి మిత్రులకు, శ్రేయోభిలాషులకు సామాజిక మాధ్యమాల ద్వారా పిలుపునిచ్చారురవి ఇచ్చిన పిలుపుకు చాలామంది స్పందించారు. మానవత్వం ఇంకా బ్రతికి ఉందని చాటిచెబుతూ పలువురు స్వచ్ఛందంగా డబ్బులు పంపించి సహకారం అందించారు.సహాయంగా వచ్చిన మొత్తం రూ. 12,200 లను నిమ్మరాజుల రవి స్వయంగా ఆ కుటుంబానికి అందజేశారు. ఈ ఆర్థిక సహాయం కష్టకాలంలో వారికి కొంత ఊరటనిచ్చింది.ఈ సందర్భంగా నిమ్మరాజుల రవి మాట్లాడుతూ, "ఈ నిరుపేద కుటుంబానికి అండగా నిలవాలని నేను చేసిన విజ్ఞప్తికి స్పందించి, డబ్బులు పంపి సహకారం అందించిన ప్రతి ఒక్కరికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఆ కుటుంబం తరఫున, నా తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. మానవత్వం చూపిన మీ అందరి రుణం తీర్చుకోలేనిది," అని తెలిపారు.

## రామగుండాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్

- అంజనాద్రి గుట్టపై సత్యనారాయణ వ్రతం



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు భారీ ప్రణాళికలను ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ వెల్లడించారు. రామగుండంలోని అంజనాద్రి గుట్టపై నిర్వహించిన సత్యనారాయణ వ్రత మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం కనుల పండువ గ జరిగింది. ఎమ్మెల్యే దంపతులు పూజలో పాల్గొన్నారు. 18 అడుగుల పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహానికి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.
ఈ ప్రాంత ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి తగ్గట్టుగా అభివృద్ధి చేయడం తన బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గోదావరి తీర ప్రాంతం ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందేలా శక్తికి మించి కృషి చేస్తానని తెలిపారు.
ప్రధాన ప్రకటనలు
108 అడుగుల పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహం
అంజనాద్రి గుట్టపై భారీ విగ్రహ ప్రతిష్టాపనకు సంబంధించిన చర్యలు ప్రారంభమైనట్లు తెలిపారు.
మహాశివుడు, దుర్గామాత, మానస దేవి, కామాక్షి అమ్మవారి విగ్రహాలు
అదే గుట్టపై ఎత్తైన విశిష్ట విగ్రహాలను ఏర్పాటు చేసి ఈ ప్రాంతాన్ని ప్రధాన ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దుతామన్నారు.
గోదారిమాత ఆలయాలు
అంతర్గాం మండలం, ఎల్లంపల్లి, గోలివాడ ప్రాంతాల్లో గోదారిమాత ఆలయాలను నిర్మించేందుకు సిద్ధమని తెలిపారు.
సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణం అభివృద్ధి
గోదావరిఖని సమ్మక్క జాతర ప్రాంగణాన్ని రూ.5 కోట్లు ఖర్చుతో అభివృద్ధి చేస్తోన్నట్లు చెప్పారు.
గోలివాడ తక్కలపల్లి జాతర ప్రాంతాల అభివృద్ధికి కూడా మరిన్ని నిధులు కేటాయించే ప్రణాళిక ఉందని వెల్లడించారు.
రామగుండాన్ని పర్యాటక కేంద్రంగా
రాముని గుండాల గుట్ట పరిసర ప్రాంతంలో ప్రత్యేక పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రామగుండం ఎడ్యుకేషనల్ హబ్అతి త్వరలో రామగుండాన్ని విద్యా కేంద్రంగా మార్చే కార్యక్రమాలు ప్రారంభిస్తామని వెల్లడించారు. అన్ని మతాల అభివృద్ధికి హామీసనాతన మందిరాలతో పాటు ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీల ప్రార్థనా స్థలాల అభివృద్ధి కూడా తన బాధ్యతలో భాగమని తెలిపారు.వేద పాఠశాల నిర్మాణంపవిత్ర గోదావరి నది తీరాన ఒక ఎకరం స్థలంలో వేద పాఠశాల ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. పాఠశాలలో అవసరమైన హాలు నిర్మాణాన్ని తాను వ్యక్తిగతంగా భరించనున్నట్లు చెప్పారు. ఈ ప్రాంత వేద పండితుల ఆశయాన్ని నెరవేర్చడం లక్ష్యమని ఆయన అన్నారు.రామగుండం నియోజకవర్గాన్ని ఆధ్యాత్మిక, సాంస్కృతిక, విద్యా, పర్యాటక రంగాల్లో ప్రత్యేక కేంద్రంగా మలిచేందుకు విస్తృత ప్రణాళికలను అమలు చేస్తామని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609